# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 136 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, శుక్రవారం - 30 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## వరదల్లో చిక్కుకున్న భారత మహిళా క్రికెటర్..
## కాపాడిన ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు!

- భారీ వర్షాల కారణంగా గుజరాత్ అతలాకుతలం
- వరద నీరు పోటెత్తడంతో రాష్ట్ర ప్రజల తీవ్ర ఇక్కట్లు
- విశ్వమిత్రి నదికి వరద పోటెత్తడంతో వడోదరలో పరిస్థితులు దారుణం



2

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..
## ముగ్గురు మావోయిస్టులు మృతి



2

జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీప్రాంతంలో మావోయిస్టుల కోసం పోలీసులు గాలింపు

పోలీసుల ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు

## పత్తి రైతులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్

రైతులు పండించిన పత్తినంతా సీసీఎల్ కొనుగోలు చేసే విధంగా చూస్తామన్న మంత్రి అచ్చెన్నాయుడు

తప్పనిసరిగా పత్తి రైతులు ఈ క్రాప్‌లో పేరు నమోదు చేసుకోవాలన్న మంత్రి అచ్చెన్నాయుడు





వివరాలు 2లో..

# వద్దు జగన్.... ఉండొద్దు జగన్ !

### ముఖ్యమంత్రి చంద్రబాబు ఎత్తుకున్న సరికొత్త స్లోగన్

అమరావతి: జగన్ సీఎం గా వద్దు అని మొన్న అన్నారు. ప్రతిపక్ష నేతగా వద్దు అని ప్రజలు అన్నారని నిన్న చెప్పారు. నేడు జగన్ ఎమ్మెల్యేగా కూడా కనీసం పనికి రారు అంటున్నారు చంద్రబాబు. ఇంకాస్తా ముందుకు వెళ్ళి అసలు జగన్ లాంటి వ్యక్తులు సమా జంలో లేకుండా ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది అని హాట్ కామెంట్స్ చేశారు చంద్రబాబు. పోలవరానికి కేంద్రం నిధులు ఇచ్చిన నేపధ్యంలో హర్షం వ్యక్తం చేస్తూ ప్రెస్ మీట్ పెట్టిన చంద్రబాబు పనిలో పనిగా వైసీపీ అధినేత మీద తీవ్ర విమర్శలే చేశారు. జగన్ వల్లనే పోలవరం పూర్తి కా లేదని నిప్పులు చెరిగారు. వైసీపీ అధి కారంలో ఉన్న అయిదేళ్ళూ పోల వరం పడకేసింది అని ఆయన అన్నారు.

ఇలా పోలవరానికి దారుణమైన నష్టం వైసీపీ ప్రభుత్వం ఏలుబడిలోనే వచ్చిందని చంద్రబాబు ఆరోపించారు. అంతే కాదు అమరావతి రాజధానిలో ఎంత గబ్బు చేయాలో అంతా చేశారని ఫలితంగా ఆ గబ్బుని తీయడానికి ఏకంగా 35 కోట్ల రూపాయలను ఖర్చు చేయాల్సి వస్తోందని అన్నారు. జగన్ పాలన వల్లనే అధికారులు కూడా ఢిల్లీ వీధులలో తలెత్తుకోలేని పరిస్థితి వచ్చిందని చంద్రబాబు అన్నారు.

- పోలవరానికి కేంద్రం నిధులు ఇచ్చిన నేపథ్యంలో హర్షం వ్యక్తం
- జగన్ వల్లనే పోలవరం పూర్తి కాలేదని నిప్పులు చెరిగారు
- ముందుకు వెళ్ళి అసలు జగన్ లాంటి వ్యక్తులు సమాజంలో లేకుండా ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది
- వైసీపీ ప్రభుత్వం అవగాహన రాహిత్యంతో కాఫర్ డ్యామ్ ని కూడా ఇబ్బంది పెట్టారని దాంతో గ్యాప్ 1 కొట్టుకుపోయేలా చేశారు



2

## ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేయాలి ..

- సీఎస్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధాని మోదీ
- జాతీయ ప్రాజెక్టులపై ప్రధాని మోదీ సమీక్ష
- జల్ జీవన్ మిషన్, గ్యాస్ పైప్ లైన్, రైల్వే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ
- రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్

ఢిల్లీ: జల్ జీవన్ మిషన్ పథకం కింద ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించేందుకు నిర్దేశించిన పథకాలతో పాటు ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలని


## వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి మోపిదేవి, బీద మస్తాన్ రావు రాజీనామా



- ఏక కాలంలో ఎంపీ పదవికి, వైసీపీ పార్టీకి రాజీనామా
- మరో ఎంపీ బీద మస్తాన్ రావుతో కలిసి రాజ్యసభ చైర్మన్ కు లేఖ అందజేత
- టీడీపీలో చేరబోతున్నట్లు వెల్లడించిన మోపిదేవి

అమరావతి :వైసీపీ సీనియర్ నేత, ఏపీ మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా మిగతా..2లో

## ఏ పత్రిక చూసినా మళ్లీ ఆ వార్తలే..



వివరాలు 2లో..

- ప్రభుత్వానికి హరీష్ రావు కీలక సూచనలు
- సీజనల్ వ్యాధులతో జనం విలవిల, ఊరంతా విషజ్వరాలే
- ఇలాంటి వార్తలను సమైక్య పాలనలో చూసేవాళ్లమని మాజీ మంత్రి హరీష్
- ఇదంతా చూసీ చూడనట్లు ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ వ్యవహరిస్తుండటం శోచనీయం
- ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్ : పడకేసిన పల్లె వైద్యం, మంచమెక్కిన మన్యం, సీజనల్ వ్యాధులతో జనం విలవిల, ఊరంతా విషజ్వరాలే.. ఇలాంటి వార్తలను సమైక్య పాలనలో చూసేవాళ్లమని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో నేడు ఏ పత్రిక చూసినా మళ్లీ ఆ వార్తలే కనిపిస్తు న్నాయన్నారు. మలేరియా, డెంగీ వంటి విషజ్వరాలు రాష్ట్రవ్యాప్తంగా విజృంభిస్తుంటే పాలకులకు చీమకుట్టినట్లైనా లేకపోవడం దుర్మార్గమని విమర్శించారు. జ్వరాలతో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందంటే ప్రభుత్వ నిర్లక్ష్యం పరాకాష్టకు చేరిందని అర్థమన్నారు. పాలన గాడి తప్పడం, పారిశుద్ధ్యం పడకేయడంతో పల్లె, పట్టణం తేడా లేకుండా ప్రజలు

# 'నా కుటుంబం కబ్జా చేసినట్లు నిరూపిస్తే'...

### అధర్మంపై ధర్మం గెలవాలంటే యుద్ధం అనివార్యం

- సచివాలయంలో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ లో ఆయన పలు కీలక వ్యాఖ్యలు
- ఎఫ్.టీ.ఎల్., బఫర్ జోన్ లలో ఎవరు నిర్మాణాలు చేసినా కూల్చివేస్తాం :సీఎం
- ఎఫ్.టీ.ఎల్., బఫర్ జోన్, చెరువులు, నాళాలపై కూల్చివేతలకే తొలి ప్రాధాన్యం
- కేటీఆర్ తన ఫామ్ హౌస్ కి అనుమతి సర్పంచ్ నుంచి తీసుకున్నట్లు చెబుతున్నారు



2లో

హైదరాబాద్: ప్రస్తుతం తెలంగాణలో "హైడ్రా" వ్యవహారం తీవ్ర చర్చనీయాంశం అవుతున్న సంగతి తెలిసిందే. చెరువులను ఎఫ్.టీ.ఎల్., మిగతా..2లో

## 25 కోట్లు ఖర్చు చేసి 8 ఏళ్లపాటు కడితే.. ఏడాదికే కుంగుతున్న బ్రిడ్జి



2

- నిజాంసాగర్ మండల కేంద్రంలో హైలెవెల్ వంతెన
- 2016 నుంచి కొనసాగిన నిర్మాణ పనులు
- 2023 లో అప్పటి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం

హైదరాబద్: ఎనిమిదేళ్ల పాటు సాగిన నిర్మాణ పనులు పూర్తయి బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది..

# జైలుకు వెళ్లిన విషయాన్ని చంద్రబాబు మరిచిపోతారా..

- వైసీపీపి ప్రభుత్వం లోనే అవినీతిని బయటకు లాగాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నారు
- చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితంలో జగన్ సీఎంగా ఉన్న సమయంలోనే జైలు ముఖం
- సీఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరులో 700 గ్రామపంచాయతీలు ఉన్నాయి
- భారీ మొత్తంలో లంచాలు ఇస్తామని ఆ అవినీతి అధికారులు డిమాండ్లు పెటారు



అమరావతి : చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గత వైసీపీపి ప్రభుత్వం లోనే అవి నీతిని బయటకు లాగాలని అనేక ప్రయత్నాలు చేస్తు న్నారు. చంద్ర బాబు నాయుడు అవి నీతికి పాల్ప డ్డారని, ఆయన ప్రజల సొమ్ము ను దోచుకున్నారని ఆరో పిస్తూ అప్పటి వైఎస్ జగన్ ప్రభుత్వం చంద్రబాబును

ఈ నిధులు ఎంత ఖర్చు అయ్యాయి అని ప్రతి సంవత్సరం ఆడిట్ జరుగుతుంది. అయితే గత వైసీపీ సిపి ప్రభుత్వంలో భారీ మొత్తంలో అక్రమాలు జరిగాయని, గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై చిత్తూరు జిల్లాలో ఆడిట్ జరుగుతోంది. చంద్రబాబు నాయుడు సొంత జిల్లా కావడంతో ఆడిట్ పూర్తి స్థాయిలో జరుగుతుంది.





## జంపింగుల ఎఫెక్ట్ : జగన్ బ్రిటన్ పర్యటన రద్దు..!

- పోతుల సునీత వంటి నమ్మకస్తురాలైన నాయకురాలు హ్యాండిచ్చారు
- వచ్చే నెలలో 20 రోజుల పాటు ఆయన బ్రిటన్‌లో ఉండేందుకు రెడీ అయ్యారు
- ఈ నేపథ్యంలో జగన్ ఇప్పుడు స్థానికంగా ఉండాల్సి ఉంది
- బ్రిటన్ కు వెళ్తే.. పార్టీపై మరింత ప్రబావం పడే అవకాశం ఉంటుందని జగన్ తలపోస్తున్నారు

అమరావతతి :వైసీపీ అధినేత జగన్ వచ్చే నెలలో తన కుమార్తె పుట్టిన రోజును పురస్కరించుకుని మిగతా..2లో

## హైడ్రా ప్రతిపక్షాలపై ప్రతీకారం కోసమా.?
# హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు.!




2లో

ప్రతిపక్ష నాయకుల ఆస్తులను టార్గెట్ చేయడానికే పెట్టినట్లు ఉంది

జీహెచ్ఎంసీ అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని హైకోర్టు ప్రశ్నించింది

10-20 ఏళ్ల క్రితం నిర్మాణాలను ఇప్పుడు ఎందుకు ముట్టుకుంటున్నారు

బీఆర్ఎస్ పార్టీకి చెందిన నిర్మాణాలను మాత్రమే ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారు

## వరదల్లో చిక్కుకున్న భారత మహిళా క్రికెటర్..

# కాపాడిన ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు!

ఢిల్లీ: భారీ వర్షాల కారణంగా గుజరాత్‌ను వరదలు ముంచెత్తాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. వరద నీరు పోటెత్తడంతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. కనీస అవసరాలకు నోచుకోని దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. ఇక వడోదరలో పరిస్థితులు మరీ దారుణంగా ఉన్నాయి. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు విశ్వమిత్రి నదికి వరద పోటెత్తింది. దీంతో నది కట్టలు తెంచుకుంది. ఈ వరదల్లో భారత మహిళా క్రికెటర్, స్పిన్నర్ రాధా యాదవ్ ఫ్యామిలీ చిక్కుంది. ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు ఆమె కుటుంబాన్ని కాపాడాయి. ఈ విషయాన్ని ఆమె స్వయంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నారు. "వడోదరలోని రోడ్లన్నీ జలమయం అయ్యాయి. మేమంతా అందులో చిక్కుకుపోయాం. విపత్కర పరిస్థితుల్లో చిక్కుకున్న మమ్మల్ని రక్షించిన ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలకు ధన్యవాదాలు'' అని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు.

### నాలుగు రోజులుగా భారీ వర్షాలు.. 28 మంది మృతి

గుజరాత్ రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో మృతుల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటివరకు 28 మంది మృతిచెందినట్లు అధికారులు వెల్లడించారు. 18వేల మంది నిరాశ్రయులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. రాష్ట్ర సీఎం భూపేంద్ర పటేల్‌తో ఇప్పటికే ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి అవసరమైన సాయం చేస్తామని ప్రధాని భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

# ముగ్గురు మావోయిస్టులు మృతి

హైదరాబాద్: మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీప్రాంతంలో మావోయిస్టుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఎదురుపడిన నక్సల్స్.. భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు. ఈ క్రమంలో పోలీసుల ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఇంకా ఆ ప్రాంతంలో ఇరు పక్షాల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని చెప్పారు. మృతులను గుర్తించాల్సి ఉన్నదని వెల్లడించారు. 2026 మార్చినాటికి నక్సల్ హింస నుంచి దేశానికి విముక్తి కల్పిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ నెల 25న ప్రకటించిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్‌లో యాంటీ నక్సల్ ఆపరేషన్స్‌పై జరిగిన సమావేశం అనంతరం మాట్లాడుతూ.. వామపక్ష తీవ్రవాదంపై అంతిమ దాడికి సమయం వచ్చిందని చెప్పారు. మన దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థకు అతి పెద్ద సవాల్ నక్సలిజమని తెలిపారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఈ సవాల్‌ను స్వీకరించిందని, ఆయుధాలు పట్టినవారిని ప్రధాన జీవన స్రవంతిలోకి తేవడానికి ప్రయత్నించిందని చెప్పారు. నక్సలిజం వల్ల గత నాలుగు దశాబ్దాల్లో 17,000 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. నక్సల్ నేతలను మట్టుబెట్టామని తెలిపారు.

# పత్తి రైతులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్

అమరావతి: రాష్ట్రంలో రైతులు పండించిన పత్తినంతా సీసీఎల్ కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఏపీ మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత పేర్కొన్నారు. రాష్ట్రంలో పత్తి సాగు, ఉత్పత్తి పెరగడంతో పాటు రైతులకు ఆర్థిక భరోసా కలిగేలా నూతన వంగడాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో రైతుల దగ్గర పత్తి కొనుగోలు చేస్తేనే సెస్ తొలగిస్తామని పత్తి స్పిన్నింగ్, జిన్నింగ్ వ్యాపారులకు మంత్రులు స్పష్టం చేశారు. పత్తి రైతుల దగ్గర మొత్తం పంట కొనుగోలు చేసేలా సీసీఎల్ కు, కేంద్రానికి లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి పత్తి పరిశ్రమ సమస్యలపై మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్రంలో 2017-18లో 20.50 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి జరగ్గా, 2023-24లో 11.58 లక్షల బేళ్ల ఉత్పత్తికి తగ్గిపోయిందన్నారు. ప్లాస్టిక్, గోనె సంచుల్లో పత్తిని ప్యాకింగ్ చేయడం వల్ల జిన్నింగ్ సమయంలో వ్యర్థాలు బయటపడుతున్నాయన్నారు. దీని వల్ల పత్తి నాణ్యత దెబ్బతినడంతో పాటు ధర కూడా తగ్గుతోందని, దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని మంత్రి అన్నారు.

### వంద శాతం ఈ- క్రాప్‌తో పత్తి రైతులకు మేలు : మంత్రి అచ్చెన్నాయుడు

ఈ- క్రాప్‌లో తప్పనిసరిగా పత్తి రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ- క్రాప్‌లో నమోదు చేసిన పంటనంతా సీసీఐ కొనుగోలు చేయాలని ఆ సంస్థ ప్రతినిధికి స్పష్టం చేశారు. అదే సమయంలో ఈ క్రాప్‌లో నమోదు వల్ల ప్రభుత్వం అందించే ఫలాలతో లబ్ధిపొందొచ్చునని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పత్తి దిగుడులు పెంపుదల, వ్యర్థాల నివారణపై మహారాష్ట్ర, తెలంగాణలో పరిస్థితులు అధ్యయనం చేసి తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. పత్తి సేకరణలో ప్లాస్టిక్ వినియోగంపై నివారణకు జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లర్లు ముందుకు రావాలన్నారు. ప్లాస్టిక్ సంచుల్లో వచ్చే పత్తిని కొనుగోలు చేయబోమని రైతులకు తేల్చి చెప్పాలన్నారు. ప్రభుత్వం కూడా ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కుపాదం మోపుతుందన్నారు.

# వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి మోపిదేవి, బీద మస్తాన్ రావు రాజీనామా

మొదటి పేజి తరువాయి

ఆయన రిజైన్ చేశారు. ఆయనతో పాటు మరో ఎంపీ బీద మస్తాన్ రావు కూడా రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈమేరకు వీరిద్దరూ ఈ రోజు రాజ్యసభ చైర్మన్ ను కలిసి, రాజీనామా లేఖలను అందజేశారు. అనంతరం వైసీపీకి గుడ్ బై చెబుతున్నట్లు మోపిదేవి వెంకటరమణ ప్రకటించారు. తన రాజీనామాకు చాలా కారణాలు ఉన్నాయన్న మోపిదేవి వెంకటరమణ.. చాలా రోజుల పాటు ఆలోచించాకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. గెలుపైనా ఓటమైనా స్థానిక రాజకీయాల్లో ఉండడమే తనకు ఇష్టమని చెప్పుకొచ్చారు. రాజ్యసభకు రావడం తనకు ఇష్టంలేదన్నారు. త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. టీడీపీలో తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారనేది త్వరలోనే తెలుస్తుందని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని ఈ సందర్భంగా మోపిదేవి స్పష్టం చేశారు.

### వ్యక్తిగత కారణాలే.. బీద మస్తాన్ రావు

మోపిదేవి వెంకటరమణతో కలిసి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన బీద మస్తాన్ రావు స్పందిస్తూ.. వ్యక్తిగత కారణాల వల్ల పార్టీకి, పదవికి రాజీనామా చేసినట్లు చెప్పుకొచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ఏ పార్టీలో చేరాలనేదానిపై తన అభిమానులు, కార్యకర్తలతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని వివరించారు. ఇప్పటి వరకు సహకరించిన వైసీపీ అధినేత జగన్ కు, పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా బీద మస్తాన్ రావు కృతజ్ఞలు తెలిపారు.

# ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేయాలి ..

మొదటి పేజి తరువాయి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు సూచించారు. తాగునీరు, జల్ జీవన్ మిషన్, పారిశుద్ధ్యం, జాతీయ రహదారులు, గ్యాస్ పైపులైన్ల నిర్మాణం, రైల్వే ప్రాజెక్టులు, అమృత్ -2.0 వంటి ప్రగతి అంశాలపై బుధవారం ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ప్రధాని నరేంద్ర మోదీ వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. పారిశుద్ధ్య నిర్వహణ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పలు రైల్వే, రోడ్డు ప్రాజెక్టులు, నూతన పైపులైను నిర్మాణ ప్రాజెక్టులను కూడా సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రధాని సిఎస్‌లను ఆదేశించారు. అటల్ మిషన్ ఫర్ రెజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ 2.0 (అమృత్ 2.0)కింద పట్టణాల్లోని ప్రతి ఇంటికి సురక్షిత తాగునీటి సౌకర్యాన్ని కల్పించడం, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్రాజెక్టులు, తాగునీటి వనరుల చుట్టూ పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ప్రధాని ఆదేశించారు.

# 25 కోట్లు ఖర్చు చేసి 8 ఏళ్లపాటు కడితే.. ఏడాదికే కుంగుతున్న బ్రిడ్జి

మొదటి పేజి తరువాయి

మంత్రి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభం కూడా చేశారు. ఎలాగైతేనేం మన కష్టాలు తీరాయని జనం అనుకునేలోపే సదరు బ్రిడ్జి కుంగిపోవడం మొదలుపెట్టింది. వాహనంతో బ్రిడ్జి ఎక్కితే వైబ్రేషన్స్ ఏర్పడడంతో వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. నాసిరకం పనుల కారణంగా ఏడాది కూడా పూర్తికాకముందే బ్రిడ్జి రిపేర్ కు వచ్చిందని మండిపడుతున్నారు. నిజాంసాగర్ మంజీరా నదిపై నిజాంసాగర్ మండల కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన బ్రిడ్జి పరిస్థితి దారుణంగా మారింది. ఎప్పుడు కూలిపోతుందోనని జనం, వాహనదారులు భయపడుతున్నారు. నిజాంసాగర్ మండల కేంద్రంలో 2016లో నాటి బీఆర్ఎస్ సర్కారు ఓ హైలెవెల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. పనులు కూడా మొదలయ్యాయి. అప్పటి నుంచి సాగి సాగి 2023 నాటికి పూర్తయ్యాయి. దాదాపు రూ.25 కోట్ల ప్రజాధనం ఈ బ్రిడ్జి నిర్మాణంపై ప్రభుత్వం వెచ్చించింది. 2023 మార్చి 15న అప్పటి మంత్రి కేటీఆర్ ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. అయితే, ప్రారంభించి ఏడాది గడిచిందో లేదో బ్రిడ్జి బీటలు వారడం మొదలుపెట్టింది. వంతెనకు ఇరువైపులా రోడ్డు కుంగిపోయింది. దీంతో వంతెనపై ప్రయాణించడానికి వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వంతెనకు పగుళ్లు ఏర్పడడంతో జనం పలుమార్లు ఫిర్యాదు చేయగా.. అధికారులు సదరు కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేశారు. దీంతో కాంట్రాక్టర్ తాత్కాలికంగా మరమ్మతులు చేసి మమ అనిపించాడు. ఈ బ్రిడ్జి పై నుంచి వెళుతుంటే వైబ్రేషన్స్ వస్తున్నాయని, కూలిపోతుందేమోనని భయం

# వద్దు జగన్... ఉండొద్దు జగన్ !



మొదటి పేజి తరువాయి

పోలవరాన్ని జగన్ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదని, అందుకే 2021 నాటికే పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ కాస్తా ఈ రోజుకీ ఏమీ కాకుండా ఉండిపోయింది అని అన్నారు. కేంద్రం పోలవరానికి ఎనిమిది వేల కోట్లు వైసీపీ హయాంలో ఇస్తే అందులో నాలుగు వేల కోట్లు మాత్రం ఖర్చు పెట్టి నాసి రకం పనులు చేశారని మిగిలిన నాలుగు వేల కోట్లు ఇతర నిధులకు మళ్ళించుకున్నారని చంద్రబాబు విమర్శించారు. అంతే కాదు వైసీపీ ప్రభుత్వం అవగాహన రాహిత్యంతో కాఫర్ డ్యామ్ ని కూడా ఇబ్బంది పెట్టారని దాంతో గ్యాప్ 1 కొట్టుకుపోయేలా చేశారన్నారు. దీంతో చరిత్రలో ఎప్పుడూ రానంత నష్టం జరిగిందన్నారు. దీంతో వైసీపీ సర్కార్ కట్టిన గైడ్ బండ్ కూడా కుంగి పోయిందన్నారు. ఇలా పోలవరానికి దారుణమైన నష్టం వైసీపీ ప్రభుత్వం ఏలుబడిలోనే వచ్చిందని చంద్రబాబు ఆరోపించారు. అంతే కాదు అమరావతి రాజధానిలో ఎంత గబ్బు చేయాలో అంతా చేశారని ఫలితంగా ఆ గబ్బుని తీయడానికి ఏకంగా 35 కోట్ల రూపాయలను ఖర్చు చేయాల్సి వస్తోందని అన్నారు. జగన్ పాలన వల్లనే అధికారులు కూడా ఢిల్లీ వీధులలో తలెత్తుకోలేని పరిస్థితి వచ్చిందని చంద్రబాబు అన్నారు. జగన్ అసలు రాజకీయ పార్టీని నడపడానికి కూడా అర్హుడు కాదని చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. గతంలో బూతులు వినిపించేవని ఇపుడు ఎవరైనా ఎక్కడైనా వింటున్నారా అని ఆయన ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో అందరికీ స్పించేవని ఇపుడు ఎవరైనా ఎక్కడైనా వింటున్నారా అని ఆయన ప్రశ్నించారు. తమ ప్రవేచ్చ ఉందని అందరూ ప్రశాంతంగా ఉన్నారని అన్నారు. ఇక పోలవలో వైఎస్సార్ రం విషయంహయాంలో కేవలం కాలువలే తవ్వాలని రోశయ్య ఏమీ చేయలేదని కిరణ్ కుమార్ రెడ్డి టెండర్లను పిలిచారని తాను వచ్చాకే అసలైన పనులు మొదలయ్యాయని ఏకంగా 72 శాతం పనులు తాను అధికారంలో ఉన్నప్పుడు ఏసి 2019లో దిగిపోయామని చెప్పారు. ఇపుడు మళ్లీ తమ మీదనే పోలవరం బాధ్యత ఉందని అందుకే మూడేళ్ల కాల పరిమితిలో పూర్తి చేసేలా చూస్తామని చంద్రబాబు చెప్పారు.

# 'నా కుటుంబం కబ్జా చేసినట్లు నిరూపిస్తే'...

మొదటి పేజి తరువాయి

బఫర్ జోన్ లలో ఎవరు నిర్మాణాలు చేసినా.. ఏ మాత్రం ఉపేక్షించేది లేదంటూ హైడ్రా విరుచుకుపడుతుంది.. ఉదయాన్నే బుల్డోజర్లతో అక్కడ వాలిపోతుంది.. మధ్యాహ్నానికి పని పూర్తి చేసేస్తున్న పరిస్థితి! ఈ సమయంలో రేవంత్ సర్కార్ పై పలు వర్గాల నుంచి ప్రశంసల జల్లులు కురుస్తుండగా.. ఇంకొంతమంది మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే స్ట్రాంగ్ గా రియాక్ట్ అయిన రేవంత్ రెడ్డి.. అధర్మంపై ధర్మం గెలవాలంటే యుద్ధం అనివార్యం అన్నట్లుగా వ్యాఖ్యానించారు కూడా! ఈ క్రమంలోనే తాజాగా మరోసారి హైడ్రా వ్యవహారంపై సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సచివాలయంలో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ లో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... ఎఫ్.టీ.ఎల్., బఫర్ జోన్ లలో ఎవరు నిర్మాణాలు చేసినా కూల్చివేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి మరోసారి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన రేవంత్... హైడ్రా దూకుడు ఆగదన్నట్లుగానే స్పందించారు. ఎఫ్.టీ.ఎల్., బఫర్ జోన్, చెరువులు, నాళాలపై కూల్చివేతలకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. హైడ్రా కూల్చివేతలు మొదలుపెట్టిందే కాంగ్రెస్ నేత పల్లంరాజు నుంచని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ విషయంలో పార్టీలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. కేటీఆర్ తన ఫామ్



హౌస్ కి అనుమతి సర్పంచ్ నుంచి తీసుకున్నట్లు చెబుతున్నారని.. సర్పంచులు ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వరని రేవంత్ తెలిపారు. అసలు జన్వాడ ఫామ్ హౌస్ లీజుకు తీసుకున్నట్లు ఎన్నికజనాల కోల అఫిడవిట్ లో కేటీఆర్ ఎందుకు ప్రస్థావించలేదని ప్రశ్నించారుకుటుంబం కబ్జా . ప్రజా ప్రయోసమే కూల్చివేతలని పునరుద్ఘాటించారు. ఈ నేపథ్యంలోనే... తన చేసినట్లు కేటీఆర్ చూపిస్తే దగ్గరుండి కూల్చివేయిస్తానని రేవంత్ స్పష్టం చేశారు. 30 ఏళ్ల కిందట కట్టిన అక్రమ నిర్మాణాలైనా సరే హైడ్రా చర్యలు తీసుకుంటుందని.. ఈ విషయంలో హరీష్ రావు సిద్ధమైతే ఆయన నేతృత్వంలోనే చెరువుల ఆక్రమణలపై నిజ నిర్ధారణ కమిటీ వేస్తామని రేవంత్ తెలిపారు.

# జైలుకు వెళ్లిన విషయాన్ని చంద్రబాబు మరిచిపోతారా..

మొదటి పేజి తరువాయి


చంద్రబాబును జైలుకు పంపించిన విషయం తెలిసిందే. చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితంలో జగన్ సీఎంగా ఉన్న సమయంలోనే జైలు ముఖం చూడాల్సి వచ్చింది. తనను జైలుకు పంపించిన వైసీపీ నాయకుల భరతం పట్టాలని ఆరోజే చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరులో 700 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సీఎం సొంత జిల్లాలో వైసీపీ కౌన్సిలర్ చేతివాటం, ఉద్యోగాల పేరుతో చీటింగ్, వామ్మో గ్రామ పంచాయతీల్లో నివాసం ఉంటున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సాధారణ సంఘాలు ప్రతి ఏడాది నిధులు విడుదల చేస్తుంటాయి. ఈ నిధులు ఎంత ఖర్చు అయ్యాయి అని ప్రతి సంవత్సరం ఆడిట్ జరుగుతుంది. అయితే గత వైసీపీ సిపి ప్రభుత్వంలో భారీ మొత్తంలో అక్రమాలు జరిగాయని, గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణలు ఉన్నాయి.ఈ విషయంపై చిత్తూరు జిల్లాలో ఆడిట్ జరుగుతోంది. చంద్రబాబు నాయుడు సొంత జిల్లా కావడంతో ఆడిట్ పూర్తి స్థాయిలో జరుగుతుంది. అయితే కొందరు. వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు చెప్పినట్లు చేసిన అధికారులు ఇప్పుడు ప్రభుత్వ విచారణ నుండి తప్పించుకోవడానికి ఆడిట్ చేస్తున్న అధికారులకు భారీ మొత్తంలో లంచాలు ఇవ్వడానికి కూడా సిద్ధమయ్యారని ఆరోపణలు వస్తున్నాయి.

### చీప్ లిక్కర్ కు స్పెషల్ బ్యూరో పెట్టిన జగన్, రద్దు చేసిన చంద్రబాబు సర్కార్

మీరు అడిగినంత డబ్బు ఇస్తామని, మా పైన శాఖా పరమైన విచారణ జరగకుండా మమ్మల్ని బయటపడేయాలని కొందరు అధికారులు అడిట్ శాఖ అధికారలతో డీల్ మాట్లాడుతున్నారని వెలుగు చూసింది. జడ్పీ, మండల పరిషత్, నగరపాలక, పురపాలక సంస్థల్లో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు ఆడిట్ చేస్తున్న ఉద్యోగుల మందు ఇలాంటి డిమాండ్లు పెడుతున్నారని తెలిసింది. ఎం బుక్కులు లేకుండానే అనేక పనులు చేశారని, వాటికి ఓచర్లు కూడా లేకుండా డబ్బులు చెల్లించారని ఆడిట్ లో వెలుగు చూసింది. ఇలా భారీ మొత్తంలో నిధులు దుర్వినియోగం చేశారని ఆడిట్ లో ఒక్కసారిగా బయపడుతున్నాయని సమాచారం. ఇలా చిక్కిపోయిన కొందరు ఉద్యోగులు ఇప్పుడు మమ్మల్ని మీరే కాపాడాలని ఆడిట్ శాఖ అధికారులను వేడుకుంటున్నారని తెలిసింది. ఆడిట్ శాఖకు చెందిన అధికారుల ముందు భారీ మొత్తంలో లంచాలు ఇస్తామని ఆ అవినీతి అధికారులు డిమాండ్లు పెట్టారని తెలిసింది. ఇప్పుడు చిత్తూరు జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల్లో ఇదే హాట్ టాపిక్ అయ్యింది. అయితే అవినీతి అధికారులకు ఆడిట్ శాఖ అధికారులు కొమ్ము కాస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆడిట్ శాఖ ఆర్ డిడి గోవిందప్ప అంటున్నారు. ముఖ్యంగా జడ్పీ, మండల పరిషత్, పురపాలక, నగరపాలక శాఖల్లో భారీ మొత్తంలో గోల్ మాల్ జరిగిందని ఆరోపణలు రావడంతో ఆ విషయంలో క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు కూడా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలి తెలిసింది. మొత్తం మీద చిత్తూరు జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతి భాగోతం మరోసారి తెరమీదకు వచ్చింది.

# ఏ పత్రిక చూసినా మళ్లీ ఆ వార్తలే..

మొదటి పేజి తరువాయి



పాలన గాడి తప్పడం, పారిశుద్ధ్యం పడకేయడంతో పల్లె, పట్టణం తేడా లేకుండా ప్రజలు రోగాల బారిన పడుతున్నరని తెలిపారు. ప్రతి రెండు ఇండ్లలో ఒకరు వైరల్ ఫీవర్‌తో వణికిపోతున్నారని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేక, డెంగీ కిట్స్ లేక రోగులు ప్రైవేటుకు వెళ్లి అప్పుల పాలవుతున్నారన్నారు. ఇదంతా చూసీ చూడనట్లు ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ వ్యవహరిస్తుండటం శోచనీయమన్నారు. తప్పుడు లెక్కలు విడుదల చేస్తూ, విష జ్వరాల కేసులను తక్కువ చేసి చూపడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి యుద్ద ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. విషజ్వరాల కారణంగా ఏ ఒక్కరు ప్రాణం కోల్పోకుండా చూడాలని కోరారు. విషజ్వరాలు విజృంభించిన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. పల్లె, పట్టణాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, డెంగీ కిట్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గురువారం ఎక్స్ వేదికగా ప్రభుత్వానికి కీలక సూచనలు చేశారు.

## జంపింగుల ఎఫెక్ట్ : జగన్ బ్రిటన్ పర్యటన రద్దు..!

బ్రిటన్ పర్యటన పెట్టుకున్న విషయం తెలిసిందే. అయితే.. తాజాగా ఈ పర్యటనను రద్దు చేసుకునే దిశగా ఆయన ఆలోచన చేస్తున్నారు. అనూహ్యంగా బుధవారం ఒక్కరోజే.. ఉరుములు లేని పిడుగులు పడినట్టుగా పార్టీ పరిస్థితి మారిపోయింది. నిన్న గాక మొన్న తనతో కలిసి నెల్లూరు జైలుకు వచ్చి.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించిన.. పోతుల సునీత వంటి నమ్మకస్తురాలైన నాయకురాలు హ్యాండిచ్చారు. ఇక, ఎంతో నెత్తిన పెట్టుకుని.. అన్ని పదవులకు ఎంపిక చేసిన మోపిదేవి వెంకటరమణ కూడా .. జంప్ అయిపోతున్నారు. ఇక, రేపో మాపో.. మరింత మంది రెడీగా ఉన్నారని సంకేతాలు వస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఇప్పుడు బ్రిటన్ కు వెళ్తే.. పార్టీపై మరింత ప్రభావం పడే అవకాశం ఉంటుందని జగన్ తలపోస్తున్నారని తెలిసింది. నిజానికి వచ్చే నెలలో 20 రోజుల పాటు ఆయన బ్రిటన్‌లో ఉండేందుకు రెడీ అయ్యారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. సిబీఐ కోర్టు నుంచి అనుమతి కూడా తెచ్చుకున్నారు. కుమార్తెలతో కలిసి.. అక్కడ కొన్ని రోజులు ప్రశాంతంగా ఉండాలని నిర్ణయించుకున్న తర్వాత.. అనూహ్యంగా చోటు చేసుకున్న పరిణామాలతో జగన్ ఒక్కసారిగా ఆలోచనలో కూరుకుపోయారు. అయితే.. జగన్‌కు ఇలాంటి పరిస్థితులు కొత్తకావు. గతంలోనూ అనేక మంది నాయకులు వచ్చారు వెళ్లారు. కానీ, అప్పుడు పార్టీ బలంగా ఉంది. కానీ,ఇప్పుడు ప్రజల్లోనే పార్టీ బలంగా లేదు. పైగా.. ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టలేని పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో జగన్ ఇప్పుడు స్థానికంగా ఉండాల్సి ఉంది. అందుకే ఆయన బ్రిటన్ పర్యటనను రద్దు చేసుకునే దిశగా ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. ఏం జరిగినా ఎదిరించాలంటే.. ఆయన ఇక్కడే ఉండడం మంచిదని కొందరు సీనియర్లు కూడా భావిస్తున్నారు. అవసరమైతే.. కొందరిని బుజ్జగించాలని కూడా భావిస్తున్నారు. నిజానికి ఇది జగన్ మనస్తత్వానికి వ్యతిరేకమే అయినా.. ఇప్పుడు తప్పని పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. సో.. మొత్తానికి పార్టీలో ఏర్పడిన కల్లోలం కారణంగా జగన్ విదేశీ పర్యటన రద్దయ్యే అవకాశం మెండుగా కనిపిస్తోంది.

# హైడ్రా ప్రతిపక్షాలపై ప్రతీకారం కోసమా.?హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు.!

హైదరాబాద్ : హైడ్రా అనేది ప్రతిపక్ష నాయకుల ఆస్తులను టార్గెట్ చేయడానికే పెట్టినట్లు ఉందని హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన జీహెచ్‌ఎంసీ అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని హైకోర్టు ప్రశ్నించింది. ముందుగా తప్పుచేసిన ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 10-20 ఏళ్ల క్రితం నిర్మాణాలను ఇప్పుడు ఎందుకు ముట్టుకుంటున్నారని హైడ్రా తరుపున హాజరైన ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిని కూడా హైకోర్టు ప్రశ్నించింది.

కూల్చివేతలపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు..

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. దుర్గంచెరువు ఎఫ్‌టీఎల్‌లో పరిధిలో ఉన్న కావూరి హిల్స్ కాలనీలో ఉన్న కొన్ని నిర్మాణాలకు హైడ్రా ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ విజయసేన్ రెడ్డి.. కేవలం కొన్ని నిర్మాణాలకు మాత్రమే నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. అదే ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఇనార్బిట్ మాల్, రహేజా టవర్స్‌కి నోటీసులు ఎందుకు ఇవ్వలేదు అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

లక్ష అనధికార నిర్మాణాలు :- హైదరాబాద్ మహా నగరంలో లక్ష అనధికార నిర్మాణాలు ఉన్నాయని, వారందరికి నోటీసులు ఎందుకు జారీ చేయలేదని కోర్ట్ సూటిగా ప్రశ్నించింది. అసలు ఏ ప్రాతిపదికన నోటీసులు ఇస్తున్నారని హైకోర్టు అడిగింది. కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన నిర్మాణాలను మాత్రమే ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారు అని హైడ్రా అధి కారులను న్యాయమూర్తి ప్రశ్నించారు. ఇక గురువారం ఉదయం దుర్గం చెరువు ప్రాంతంలోని సుమారు 104అక్రమ నిర్మాణాలకు హైడ్రా నోటీసులు జారీ చేసింది.

జీహెచ్ఎంసీ అధికారులపై ఎందుకు చర్యలు లేవు..

దుర్గంచెరువు ఆక్రమణలపై రెవెన్యూ అధికారుల ఫోకస్ పెట్టారు. చెరువు చుట్టూ పలువురు ప్రముఖుల నివాసాల గుర్తింపు. ఎఫ్‌టీఎల్ జోన్‌దుర్గంచెరువును ఆనుకుని ఖరీదైన భవనాల నిర్మాణించారని గుర్తించారు. లో నిర్మాణాలు ఉన్నట్టు గుర్తించిన రెవెన్యూ అధికారులు. 204మందికి నోటీసులు పంపిన శేరిలింగంపల్లి తహశీల్దార్.30 రోజుల్లోగా స్వచ్చందంగా కూల్చివేయాలని నోటీసులలో పేర్కొన్న అధికారులు. ఎఫ్‌టీఎల్ జోన్‌లోనే అద్దెకు ఉంటున్న సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి. ఆయన ఉంటున్న అద్దె ఇంటికి కూడా నోటీసులు జారీ చేసిన అధికారులు. అంతే కాకుండా నెక్లార్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, కావూరి హిల్స్, అమర్ కోఆపరేటివ్ సొసైటీలోని నివాసాలకు కూడా శేరిలింగంపల్లి తహశీల్దార్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.!

## ప్రశాంతంగా ముగిసిన స్కూల్ కమిటీ ఎన్నికలు:



నార్పల ఆగస్టు 29 జనం రిపోర్టర్ : మండల కేంద్రంలోని బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన స్కూల్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం కావడం జరిగింది. బాలుర ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ గా ప్రసాదు అలియాస్ బడా ప్రసాదు, వైస్ చైర్మన్ గా సునీత లను కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగినది. అలాగే బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కమిటీ ఎన్నికలలో పాఠశాల చైర్మన్ గా ప్రకాష్ నాయుడు వైస్ చైర్మన్ గా అనసూయ లను కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగినది. ఎన్నికల అనంతరం పాఠశాలల చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు మరియు కమిటీ సభ్యుల చేత ఆయా పాఠశాలల హెడ్మాస్టర్ లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి, పిల్లల ఉన్నత విద్య కోసం ఎటువంటి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని రెండు పాఠశాలల చైర్మన్లు తెలిపారు.ఈ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ మరియు ఎస్సైలు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



హనుమంతునిపాడు ఆగస్టు 29 జనం రిపోర్టర్ : సెప్టెంబర్ 7వ తేదీన జరిగే వినాయక చవితి పండుగ సందర్భంగా ఎవరైనా వారి వారి గ్రామాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చెయ్యదలిసిన వారు ముందస్తుగా పోలీసు వారి పర్మిషన్ తీసుకోవాలని హనుమంతుని పాడు ఎస్ఐ శివనాగరాజు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.జిల్లా ఎస్పీ, కనిగిరి డియస్పి మరియు సీఐ ఆదేశాల మేరకు వినాయక విగ్రహాల ఏర్పాటు మరియు నిమజ్జనం సమయంలో తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాలు జరగకుండా పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆయన కోరారు

## బీర్కూర్ రెండు కుటుంబాల మధ్య ఆస్తి కోసం తగాదా...

-ఇద్దరు పరిస్థితి విషమం. నిజామాబాద్ ఆసుపత్రిలో చికిత్స..


-ఆస్తికోసం అన్నదమ్ముల కుటుంబాల మధ్య ఘర్షణ.



నిజామాబాద్ ఆగస్టు 29 జనం రిపోర్టర్ : ఆస్తికోసం అన్నదమ్ముల కుటుంబాల మధ్య ఘర్షణ చెలరేగి ప్రాణాల మీదికి తీసుకువచ్చిన ఘటన కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. మంగలి మాధవ్, మంగళ శంకర్ ఇద్దరు అన్నదమ్ములు, ఎవరి వారు కొన్నేళ్లుగా వేరేగా ఉంటూ కుటుంబం ని పోషించు కుంటున్నారు. వారం రోజుల క్రితం వీరి తల్లి చనిపోయింది. తల్లి చావు ఖర్చులు, ఆస్తి విషయాల్లో మంగలి శంకర్, మంగలి మాధవ్ అన్నదమ్ముల మధ్య గొడవ మొదలైంది. ఈ గొడవ మొదలు కావడంతో శంకర్ కొడుకులు మంగలి బాబులాల్, మంగలి శంకర్, మంగలి సుధాకర్, మంగలి గంగమని కుటుంబ ం మంగళి మాధవ్ కుటుంబం పై దాడికి పాల్పడ్డారు. తన తండ్రిపై జరుగుతున్న దాడిని చూసి మాధవ్ కుమారుడు రామ్ పారిపోయాడు. ఇద్దరు వృద్ధులైన మంగలి మాధవ్ పై, మంగలి నాగవపై విచక్షణ రైతంగా కర్రలతో, ఇటుక లతో దాడులకు పాల్పడ్డారు ఈ ఘటనలో మాధవ్, నా గవ్వ తీవ్రంగా గాయపడ్డారు . తీవ్ర గాయాలకు గురై నేలపై కొట్టుకుంటున్న పరిస్థితి చూడకుండా మంగలి బాబూలాల్, మంగలి శంకర్, మంగలి సుధాకర్ కర్రలతో, ఇటుకలతో దాడి చేయడంతో నాగవ్వ అపస్మార్క స్థితికి చేరుకుంది, తీవ్ర గాయాలతో మాధవ్ రోడ్డుపై పడి ఉండగా స్థానికులు వెంటనే వీరిని నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. నాగవ్వ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉంది, మాధవ్ కు తనకు బలమైన గాయాలు కావడం వల్ల ఆయన ఇంకా కోల్కోలేదు. ఘర్షణకు ఆస్తి తగలదు కారణమని తెలుస్తుంది.

## చలో ఎస్ పి డి సి ఎల్ జయప్రదం చేయండి.. కామనురు శ్రీనివాసులురెడ్డి

విద్యుత్ కార్మికులు సమస్యలపై సెప్టెంబర్ 5వ తేదీన తిరుపతి లోని ఎస్ పి డి సి ఎల్ వద్ద జరుగు ఆందోళనను జయప్రదం చేయండి.



గురువారం ఉదయం ఆగస్టు 29 జనం రిపోర్టర్ : కడప నగరంలోని విద్యుత్ భవన్ నందు సిఐటియు ఆధ్వర్యంలో విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు చలో తిరుపతి పిలుపునిచ్చారు ఆ పిలుపు సంబంధించిన గోడపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనయూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కామనురు శ్రీనివసూలురెడ్డి మాట్లాడుతూ జిల్లాలోనిప్రతి విద్యుత్ కాంట్రాక్టర్మికుడు తరలిరావాలని పిలుపునిచ్చారులిరాష్ట్రవ్యాప్తంగా 23,500 మంది విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలి .లి 2022 పి ఆర్ సి ఏరియర్స్ ఇవ్వాలి. ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న అన్స్కిల్డ్ కార్మికులకు స్టిల్ చేసి స్కిల్డ్ వేతనం ఇవ్వాలి.లి కొత్త ఆపరేటర్లకుపాతఆపరేటర్లకుసమానంగా జీవితాలు ఇవ్వాలి. ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్ మెన్ ను నియమించాలి.ఫీల్డ్ అసిస్టెంట్ గా పని స్తున్న ఐ టి ఐ విద్యార్హత ఉన్న అన్ స్కిల్డ్ కార్మికులకు స్కిల్డ్ చేసి స్కిల్ వేతనం ఇవ్వాలి.కొత్త ఆపరేటర్లుగా ఉన్న వారందరికీ పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలి.మీటర్ బిల్ ఏజెన్సీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎస్ పి ఎం కార్మికులకు కనీస వేతనం, ఈపీఎఫ్, ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని, ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్మెన్ ను నియమించాలని. పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను చేపట్టాలని.రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలని అలాగే కార్మికుడి గాని కార్మిక కుటుంబాల్లో గాని ఏదైనా అనారోగ్య సమస్య గాని యాక్సిడెంట్లు సమస్య గాని వచ్చినప్పుడు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వమే వైద్యం అందించాలి. సెప్టెంబర్ 5 తిరుపతి ఎస్పీడీసీఎల్ వద్ద ఆందోళననుజయప్రదంచేయాలని అన్నారుఉమ్మడి జిల్లాలోని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరూ సమస్యలపై సెప్టెంబర్ 5వ తేదీన తిరుపతి ఎస్పీడీసీఎల్ వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని పోస్టరు విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా యు ఈ ఈ సి వర్కర్స్ రాష్ట్ర నాయకులు రియాజ్ మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్న 25,సంవత్సరాలుగా పనిచేస్తున్న23,500 విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కొత్త ప్రభుత్వం ఆలోచనచేసి విద్యుత్ కా ర్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపాలి. కొత్త ఆపరేటర్లుగా ఉన్న వారందరికీ పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలి.పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను చేపట్టాలని.రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలని అలాగే కార్మికుడి గాని కార్మిక కుటుంబాల్లో గాని ఏదైనా అనారోగ్య సమస్య గాని యాక్సిడెంట్లు సమస్య గాని వచ్చినప్పుడు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వమే వైద్యం అందించాలి. హెల్త్ కార్డులు ఇవ్వాలనీ డిమాండ్లను పరిష్కరించాలని సెప్టెంబర్ 5వ తేదీన తిరుపతిఎస్పీడీసీఎల్ జరిగే ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని విద్యుత్ కార్మికులందరూ పెద్ద ఎత్తునతరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో డిస్కౌంట్ ప్రెసిడెంట్ శివశంకర్, ఏపీ ట్రాన్స్కో నాయకులు నూర్ భాషా, కడప డివిజన్ నాయకులు శివ ప్రసాద్ రెడ్డి దేవదానం, ట్రాన్స్ఫార్మర్స్ డివిజన్ నాయకులు నందీశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, విద్యుత్ కాంటాక్ట్ కార్మికుల నాయకులు రియాజ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు


## కనీస వేతనాలు అమలుకై ఈనెల 30 ఛలో ఆఫీస్ ను జయప్రదం చేయండి.

డిఎం.సుధాకర్, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధానకార్యదర్శి



నిజామాబాద్ ఆగస్టు 29 జనం రిపోర్టర్ : కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్, వర్కర్లకు బేసిక్ పే అమలు కోసం, ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యు) ఆధ్వర్యంలో ఈనెల 30న జరిగే చలో ఎస్.పీ.డీ , (హైదరాబాద్) కార్యాలయం పిలుపును జయప్రదం చేయాలని మోపాల్ కేజీబీవీ వద్ద పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టీ.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్, వర్కర్లకు వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ముఖ్యంగా కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన కేజీబీవీల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలన్నారు. రిటర్మెంట్ వయసును 65 ఏళ్లకు పెంచాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. వంట పాత్రలు ఇతర సామాగ్రిని సరిపడా కొత్తవి అందించాలన్నారు. డ్యూటీచార్ట్ అమలు చేసి, పనిభారం తగ్గించాలన్నారు. కంప్యూటర్ ఒకేషనల్ ఇన్స్ స్ట్రక్టర్లకు ఫుల్ టైం వేతనాలు ఇవ్వాలన్నారు. ఏఎన్ఎం లకు నైట్ డ్యూటీలు తగ్గించాలన్నారు. నాన్ టీచింగ్ సిబ్బందికి బదిలీలు చేపట్టాలన్నారు. గత, ప్రస్తుత ముఖ్యమంత్రులు ఇచ్చిన హామీ మేరకు నాన్ టీచింగ్, వర్కర్లను రెగ్యులరైజ్ చేసే ప్రక్రియను ప్రారంభించాలన్నారు. పై డిమాండ్ల సాధన కోసం ఈనెల 30న యూనియన్ ఆధ్వర్యంలో చలో ఎస్.పి.డి (హైదరాబాద్) ఆఫీస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ వర్కర్లు ఈ పిలుపును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బంది సుమలత, లక్ష్మి, పుష్పలత, ప్రేమ, వాసుకి, సంతోషి, సుజాత, సరోజ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి దారుణ హత్య



నిజామాబాద్ ఆగస్టు 29 జనం రిపోర్టర్ : డిచ్పల్లి మండలంలో యువకుడు హత్యకు గురయ్యాడు ఘన్పూర్ గ్రామ చౌరస్తా కమాన్ వద్ద ఓ యువకుడి మృతదేహం స్థానికులు గుర్తించారు, వెంటనే డిచ్పల్లి పోలీసులకు సమాచారం అందించారు కాగా మృతుడు నడిపెల్లి తాండ కు చెందిన కృష్ణ (28) గా గుర్తించారు. మృతుడు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పక్కనే ఉన్న కల్లుబట్టి లో గొడవ జరిగి ఉండవచ్చని, ఈ క్రమంలోనే హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు, సీఐ మల్లేష్ ఎస్సై షరీఫ్ లు వివరాలు సేకరిస్తున్నారు.

## సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి ఇంటికి నోటీసులు..



శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆగస్టు 29 జనం రిపోర్టర్ : సీఎం రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటికి హైడ్రా అధికారులు నోటీసులు అంటించారు, మాదాపూర్ అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో తిరుపతిరెడ్డి నివాసం ఉండగా ఆ ఇల్లు ఎఫ్ టి ఎల్, పరిధిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు,మరో వైపు దుర్గం చెరువును ఆనుకుని ఉన్న కావూరి హిల్స్, నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, అమర్ సొసైటీ వాసులకు కూడా నోటీసులు జారీ చేశారు,నెలలోగా అక్రమ కట్టడాలు కూల్చేయాలని స్పష్టం చేశారు..

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం,,



శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆగస్టు 29 జనం రిపోర్టర్ : దేశంలో, రాష్ట్రంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముందంజలో ఉండి ప్రతి బూతు నుండి 300 మందికి పైగా సభ్యులుగా నమోదు చేయించాలని కోరిన,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, మసీదుబండ, భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు అధ్యక్షతన శేరిలింగంపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో నియోజకవర్గ ముఖ్య నాయకులు,డివిజన్ నాయకులు ,కమిటీ సభ్యులతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఒక మహా యజ్ఞంగా నియోజకవర్గంలో చేపట్టాలని, లక్ష యాభై వేల మందికి పైగా సభ్యులను నమోదు చేయించాలని సూచించారు,డివిజన్ల వారీగా ఇంచార్జులను , సహ ఇంచార్జులను, డివిజన్ కమిటీలను నియమించడం జరిగిందని, కార్యకర్తలు బూత్ స్థాయి నాయకులతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు, ఈ నమోదు కార్యక్రమము ద్వారా రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఎక్కువ కార్పొరేషన్ సీట్లు గెలవడానికి, ప్రజలతో సత్-



సంబంధాలు పెరుగుతాయని సూచిస్తూ నమోదు కార్యక్రమంలో టోల్ ఫ్రీ నెంబర్ 8800002024 కు మిస్డ్ కాల్ ఇప్పించి తద్వారా వచ్చిన లింక్ లో వారి వివరాలను పూర్తి చేయించాలని గుర్తు చేశారు, ప్రతి డివిజన్ నుండి 15000 పైగా సభ్యత్వలను నమోదు చేయించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరూ పనిచేస్తూ ,ప్రతి బూత్ నుండి 300 మందికి పైగా సభ్యులను నమోదు చేయాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు , జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు, కమిటీ సభ్యులు ,సీనియర్ నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు..

## సమస్యలను పరిష్కరించాలని ఏఐవైఎఫ్ ధర్నా




అమరచింత వనపర్తి జిల్లా ఆగస్టు 29 జనం రిపోర్టర్ : అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కేంద్రంలోని సమస్యలను పరిష్కరించాలని గురువారం ఆయన మున్సిపల్ కార్యాలయం ముందు ఏఐవైఎఫ్ నాయకులు తో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కుతుబ్ మాట్లాడుతూ 1వ వార్డు షాదిఖాన పక్కన మురుగునీటిని తొలగించాలని అక్కడ ప్రత్యేక కాలువను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త బస్టాండులో మహిళలకు మరుగుదొడ్లు మూత్రశాలలు నిర్మించాలని ప్రధాన రహదారుల వెంట ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూడో వార్డులోని కాళికాదేవి గుడి ముందు నిల్వ ఉన్న మురికి నీటిని పక్కన ఉన్న మురికి నీటిని డ్రైనేజీ కి కలపాలని డిమాండ్ చేశారు నాలుగో వార్డులో మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని పట్టణంలో వీధి దీపాలు కొత్తవి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కమిషనర్ కు వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమంలో మార్కింగ్ అనురాగ్ మహబూబ్ వరుణ్ ముస్తఫా అక్షయ్ పాల్గొన్నారు.

## తెలుగు భాష దినోత్సవ వేడుకలు

ప్రిన్సిపాల్ శాంత రామ్ కర్ణ



హసన్ పర్తి మండలం ఆగస్టు 29 జనం రిపోర్టర్ : హసన్ పర్తి 66వ డివిజన్ మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల లో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ అతి ప్రాచీన ద్రావిడ భాషల్లో అత్యంత ప్రధానమైన భాష మన తెలుగు భాష అని సుమారు 8 కోట్ల మందికి మాతృభాష అని ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ యానాం రాష్ట్రాల అధికార భాషగా ఉందని తెలిపినారు దేశ భాషలందు తెలుగు లెస్స అన్న శ్రీకృష్ణదేవరాయలు కాలం నుండి ఆదికవి నన్నయ, పోతన, నేటి ఆధునిక కవులైన దాశరథి,కృష్ణమాచార్య, డాక్టర్ సి.నారాయణరెడ్డి,గార లవరకు తెలుగు భాషకు అంతర్జాతీయ స్థాయిలో ఎనలేని ప్రాధాన్యం కల్పించినారని కానీ నేడు పాఠశాలలో ఆంగ్ల భాష మోజులో పడి అమ్మ భాష అయినా మన తెలుగు భాషకు ప్రాధాన్యం తగ్గించడం జరుగుతుందని దానివలన మన తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితులు ఎదురవుతున్నాయని అన్య భాషలు ఎన్ని నేర్చుకున్నా మన మాతృభాషను మర్చిపోవద్దు. మన మాతృభాషను మర్చిపోతే అమ్మను మర్చిపోయినట్లేనని మన సంస్కృతి విలువలు సాంప్రదాయాలతో మంచి అనుబంధం మాతృభాషతోనే ఏర్పడుతుందని తెలిపినారు కాబట్టి తెలుగు భాష కనుమరుగైగిపోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగు వాడిపైఉందన్నారు అందుకే మన పాఠశాలలో అనేక పర్యావరణహిత విద్యా కార్యక్రమాలలో భాగంగా ఈ సంవత్సరము మన అమ్మ భాష అయినా తెలుగు భాషను పరిరక్షించడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపినారు విద్యార్థులచే తెలుగు భాషను నేర్చుకుందాం తెలుగులోనే మాట్లాడుకుందాం అని ప్రతిజ్ఞ చేయించినారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు శతక పద్యాల పోటీ కవితలు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపినారు నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యార్థులతో వర్ణమాల అక్షరాలు ప్రదర్శించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు,రాధా కుమారి, అచ్యుత్ రెడ్డి,అరుణ,సుచిత్ర సిహెచ్ సంధ్య, జి సంధ్య, ప్రవళిక,సరిత,దేవిక, అఖిల తదితరులు పాల్గొన్నారు

## షరతులు లేకుండా 2 లక్షల వరకు రుణమాఫీ చేయాలి

-రుణమాఫీకి కొర్రీలు పెట్టి రైతులను బ్యాంకు చుట్టూ తిప్పడం సరికాదు

-అమరచింత యూనియన్ బ్యాంకు ముందు సిపిఎం ధర్నా

-ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం తప్పదు




అమరచింత వనపర్తి జిల్లా ఆగస్టు 29 జనం రిపోర్టర్ : కౌశల్ లేకుండా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణమాఫీ పై ఆంక్షలు విధించడానికి నిరసిస్తూ గురువారం అమరచింత యూనియన్ బ్యాంకు వద్ద రైతులతో కలిసి సిపిఎం నాయకులు ధర్నా చేపట్టారు. రుణమాఫీ కానీ రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రుణమాఫీ కానీ రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయాలని రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా యూనియన్ బ్యాంకు ముందు రైతుల తో కలిసి ఆందోళన చేపట్టామని గోపి అన్నారు. మండల కార్యదర్శి గ మండల నాయకులు వెంకటేష్ రమేష్ అజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేని పోస్టులో రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఆంక్షలు పెట్టడం సరికాదని అన్నారు. రైతులకు 18 వేల కోట్ల రూపాయలు మాత్రమే రుణమాఫీ చేయడం ఇంకా 12 వేల కోట్ల రూపాయలు రైతుల రుణమాఫీ కావలసి ఉందన్నారు. ఇప్పటికీ చేసినా రుణమాఫీ లిస్టులో లేని రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్యాలయం, యూనియన్ బ్యాంక్ సిబ్బంది రైతులను షరతులతో ఇబ్బంది పెట్టకుండా చూడాలని కోరారు. అమరచింత యూనియన్ బ్యాంకులు 78 00 అకౌంట్లో రైతుల పేర్లు రుణమాఫీ కోసం పంపిస్తే ఇప్పటికి 3000 అకౌంట్లో రైతులకు మాత్రమే రుణమాఫీ వచ్చిందన్నారు.ఇంకా దాదాపు 4800 అకౌంట్లో రైతులకు రుణమాఫీ కాలేదని ఆరోపించారు.వెంటనే రైతులకు బడ్జెట్ విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం యూనియన్ బ్యాంక్ మేనేజర్ శివశంకర్ తో నాయకులు రుణమాఫీ పై మాట్లాడారు. రెండు లక్షల పైన ఉన్న రైతులు డబ్బులు కడితే మాత్రమే కట్టించుకుంటున్నామని కట్టని రైతులను బలవంతం చేయడం లేదని బ్యాంకు మేనేజర్ సిపిఎం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బుచ్చన్న శ్యాంసుందర్ రాఘవేంద్ర తిరుమలి శ్రీను ఇమ్మానియేల్ శ్రీను వెంకటేష్ జాంగిర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రభుత్వ కార్యాలయాలకు ఆధునీకరణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



ఏలేశ్వరంఆగస్టు 29 జనం రిపోర్టర్ : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరంమండల ఎంపిపి గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) అధ్యక్షతన జరిగిన ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశమునకు హాజరైన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి. ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికిన ఎన్డీఏ శ్రేణులు, అధికారులు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం మరియు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం ఆధునీకరణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ స్థానిక సంస్థల బలోపేతానికి, గ్రామాల అభివృద్ధికి ఈ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, ఎన్డీయే కూటమి శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన తహసిల్దార్



అమరచింత వనపర్తి జిల్లా ఆగస్టు 29 జనం రిపోర్టర్ : ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను గురువారం తహసిల్దార్ కార్యాలయం వద్ద అధికారులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అమరచింత మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను తహసిల్దార్ రమేష్ రెడ్డి చైర్పర్సన్ మంగమ్మ వైస్ చైర్మన్ పంపిణీ చేశారు. 15 మంది లబ్ధిదారులకు 15, 1740 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గోపాల్ సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ మాజీ ఎంపిటిసి తిరుమలేష్ కౌన్సిలర్ రాజశేఖరరెడ్డి ఐ ఎన్ టియుసి మండల అధ్యక్షులు దాసు యువ నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ సెల్ అధ్యక్షులు ప్రకాశం హనుమంతు నాయక్ ఓసిరి గారి విష్ణు తౌఫిక్ యువజన నాయకులు రాకేష్ గౌడు తోపాటు లబ్ధిదారులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

## మాజీ ఎంపిటిసి బండారి రజిత చేరాలు



హసన్ పర్తి మండలం **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** హసన్ పర్తి మండలంలోని గ్రామం సీతంపేటలో బౌతు లక్ష్మయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 25 కేజీల బియ్యాన్ని లక్ష్మయ్య కుటుంబ సభ్యులకి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాజయ్య ,బౌతు శ్రీను,బౌతు వీరాస్వామి, గ్రామస్తులు చొక్క ఉప్పలయ్య,గోల్లే రాజయ్య,బౌతు సురేష్. బౌతు శ్రీను బౌతు వెంకటేష్ మంగలి శ్రీను గోల్లే కిట్టు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మెడిదల రమేష్ గారి పుట్టినరోజు వేడుకలు



పొదిలి **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :**కోనసీమ జిల్లా, అమలాపురం గ్రామం వాస్తవ్యులు మెడిదల రమేష్ గారి పుట్టినరోజు ఈరోజు పుట్టినరోజు సందర్భంగా వారి ప్రాణ స్నేహితులు దొమ్మేటి వెంకట్ గారు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదల మధ్య పుట్టినరోజు వేడుకలు జరిపి భోజనం పంపిణీ ఏర్పాటు చేయమని చెప్పడం జరిగింది ఈ సందర్భంగా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సభ్యులు పొదిలి కాలేజీ రోడ్డులోని ఒక ఏరియాలో రమేష్ గారి పుట్టినరోజు కేకు కట్ చేసి పేద పిల్లల మధ్య ఈ పుట్టినరోజు నిర్వహించడం జరిగింది కేక్ కటింగ్ తర్వాత 70 మంది పేదలకు మంచి భోజనాన్ని ఇవ్వడం జరిగింది రమేష్ గారు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని భోజనం అందుకున్న ప్రతి ఒక్కరు నిండు మనసుతో మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో నరసింహారావు, ఆంజనేయులు, బ్రహ్మారెడ్డి, రాధా తదితరులు పాల్గొన్నారు

# 17న అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సమస్యలపై ధర్నా.



పొన్నూరు **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పెదకాకాని అంగన్వాడి సెక్టార్ లో గురువారం సమావేశం జరిగింది. సమావేశంలో కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీన అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సమస్యలపై గుంటూరు పిడి ఆఫీస్ వద్ద ధర్నా జరుగుతుందని ఈ ధర్నా కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# తెలుగు భాష పునరుజ్జీవమే ప్రభుత్వ లక్ష్యం

## -గిడుగు ఆశయాన్ని నెరవేరుస్తాం

## -శాసనసభ్యులు కూనరవి కుమార్



,శ్రీకాకుళం (ఆమదాలవలస)**ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** తెలుగు భాష పునరుజ్జీవమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ అన్నారు. మాతృభాష దినోత్సవం తో పాటు తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా శ్రీకాకుళం గాంధీ మందిరం స్వాతంత్ర సమరయోధుల స్మృతి వనంలో గిడుగు విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తెలుగు భాష అభివృద్ధి కోసం తమ ప్రభుత్వమే గతంలో కూడా ఎంతో కృషి చేసిందన్నారు. తెలుగుని వ్యవహారిక భాషగా మలిచేందుకు గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషి అనిర్వచనీయమైనదని ఆయన కొనియాడారు. పర్వతాల పేటలో జన్మించిన గిడుగు ప్రపంచం అంతా గర్వించే తెలుగు భాషకు చేసిన సేవ కి గుర్తుగా ప్రభుత్వమే అధికారికంగా గిడుగు జయంతి కార్యక్రమం నిర్వహించాలని ఎమ్మెల్యే అన్నారు. వైకాపా పాలనలో తెలుగు భాషను అంతమొందించేందుకు పనిచేశారని దుయ్య బట్టారు. తమ ప్రభుత్వం మాతృభాషలోనే పరిపాలన, విద్యాబోధన చేపట్టి తెలుగు భాషను కాపాడుకుంటామన్నారు. తెలుగు భాష గొప్పతనం కోసం గిడుగు చేసిన సేవలను కొనియాడుతూ అవధాన పండితులు పైడి హరినాధరావు, నిష్టల నరసింహమూర్తి గేయాలు ఆలపించారు. గిడుగు విగ్రహ దాత మందపల్లి రామకృష్ణారావు మాస్టారును ఎమ్మెల్యే అభినందించారు. కూన రవికి గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు మెమొంటోని ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు డాక్టర్ జామి భీమశంకర్, నటుకుల మోహన్, మెట్ట అనంతం బట్లు, పందిరి అప్పారావు, సువ్వారి రాజారావు, శాస్త్రీ తదితరులు ఉన్నారు

# పంచాయతీ ఓటర్ జాబితా రూపకల్పన పటిష్ట చర్యలు....


## - రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారధి...

## -పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాల గుర్తింపు...

## -పంచాయతీ ఎన్నికల సన్నద్ధత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించిన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అదికారి....



రామగుండం **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** పంచాయతీ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి హైదరాబాద్ నుంచి పంచాయతీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ, ఫోటో తో కూడిన ఓటర్ జాబితా రూపకల్పన చేయాలని అన్నారు. ఓటరు జాబితా నుంచి గ్రామ పంచాయతీ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వార్డుల వారీగా కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆయన సూచించారు . గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు గ్రామంలోని వార్డుల వారీగా అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్ లను తనిఖీ చేసి అవసరమైన మరమ్మత్తులు నిర్వహించాలని, మొదటి దశ బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని




తెలిపారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని గుర్తించి వారి వివరాలు అందజేయాలని, రిటర్నింగ్ అధికారులు, ప్రిసీడింగ్ అధికారులుగా విధులు నిర్వహించే వారికి అవసరమైన శిక్షణ అందించేందుకు వీలుగా ప్రతి జిల్లా నుంచి 10 మంది రిసోర్స్ పర్సన్ ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి శిక్షణకు పంపాలని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు వివిధ దశలలో జరుగుతాయని, దానికి సంబంధించి ముద్రించాల్సిన బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రేస్ మొదలగు అంశాలను ముందుగానే ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో డి.పి. ఓ.ఆశాలత , ఆర్ . డి.ఓ.లు బి.గంగయ్య, వి.హనుమా నాయక్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విదంగా ఉండాలి లేని యెడల వారిపై చట్టరీత్యా చర్యలు....

## -పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** అర్హత లేని వాహనాలపై ఉండే ప్రెస్, ఆర్మీ, పోలీస్, ఇతర శాఖల స్టిక్కర్ల ఉంటే తొలగించాలని, వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విదంగా ఉండాలని, వాహనాలకు బ్లాక్ ఫిలిమ్‌లు తొలగించాలని, వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రా లు కలిగి ఉండాలని, ద్విచక్రవాహనదారులు కంపని నుండి వచ్చిన సైలెన్సర్ కాకుండా మాడిఫై చేస్తే వాటిని, సైరన్ లు సెప్టెంబర్ 02వ. తేది లోపు తొలగించాలని వాహనదారులకు ముందస్తూ సమాచారం ఇవ్వడం జరుగుతుందని, సెప్టెంబర్ 03వ. తేది నుండి రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిదిలోని పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిదిలో ప్రతి రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, నిబందనలకు విరుద్దమగా, ట్రాఫిక్ నిబందనలను ఉల్లఘించిన వారికీ జరిమానాలు విదిస్తూ వాహనాలు సిజ్ చేయడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. కొన్నిచోట్ల కొంతమంది పోలీస్, ఆర్మీ ,ఇతర డిపార్టుమెంట్ స్టిక్కర్, మీడియా సంస్థల్లో పనిచేయకున్నా ప్రెస్ అని యధేచ్ఛగా తమ వాహనాలపై వేసుకుని తిరుగుతున్నారని, వాటిని వెంటనే తొలగించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.వాహనాలకు నెంబర్ ప్లేట్లను తమకు ఇష్టమొచ్చినట్లుగా, ఇతరులను ఆకర్షించేటట్లుగా మార్చేస్తున్నారు. ఉదాహరణకు 8055 నెంబరును బి ఒ ఎస్ ఎస్ లాగా మార్చేస్తున్నారు. వాహనాల నెంబర్లు ట్యాంపరింగ్ చేయడం, నెంబరు ప్లేటు లేకుండా, నెంబర్ కనిపించడకుండా నెంబర్ ప్లేట్లపై స్టిక్కర్లు అంటించడం, నెంబర్ కనిపించడకుండా బెండ్ చేయడం, రకరకాల డిజైన్లతో నెంబర్ ప్లేట్స్ ఏర్పాటు చేయడం నేరం. వాస్తవానికి రోడ్డు ప్రమాదాల్లో గానీ, ఇతరత్రా కేసులు చేధించడంలో వాహనాల నెంబర్లే ప్రధాన పాత్ర పోషిస్తాయి. అలాంటిది వాహనాల నెంబర్లు కనబడకుండా కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వాహనాల నెంబర్ ప్లేట్లు రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ తప్పని సరిగా ఉండాలి. కొంతమంది యువత ద్విచక్రవాహనల సైలెన్సర్ మాడిఫై చేసి పెద్ద శబ్దాలతో సౌండ్-పొల్యూషన్ చేస్తూ, సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వివిధ రకాల ప్రైవేటు వాహనాల కు ఎలాంటి అనుమతులు లేకుండా అత్యవసర సేవల సందర్భంగా వినియోగించే సైరన్ లను ఏర్పాటు చేసినారు. అట్టి వాహనదారులు వారం లోపు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, సైరన్లను తొలగించని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొంతమంది వాహనాల అద్దాలకు పూర్తిగా కనిపించకుండా బ్లాక్ ఫిలిమ్‌లు వేసుకొని తిరగడం చేస్తున్నారు. వెంటనే తొలగించాలని తెలిపారు. వాహనాల ముందు విండోకు 70 శాతం వెలుతురు వచ్చే విధంగా, వెనుక విండోకు 50 శాతానికి తక్కువ కాకుండా వెలుతురు వచ్చే విధంగా తయారు చేయాలని నిబంధనలున్నాయన్నారు. ప్రతిఒక్క వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రా లు లేకుండా, తప్పుడు నెంబర్ ప్లేట్లు పెట్టుకొని వాహనాలు నడిపడం, తాత్కాలిక రిజిస్ట్రేషన్‌తో రిజిస్ట్రేషన్ చేయకుండ వాహనాలు నడపడం చేస్తున్నారు అట్టి వారి వాహనాలు సిజ్ చేయడం జరుగుతుంది. పైన తెలిపిన ఆదేశాలు, సూచనలు వాహనదారులు అందరు పాటించి నిబందలకు విరుద్ధంగా ఉన్న వారి వాహనాలను నిబందనల ప్రకారం సెప్టెంబర్ 02వ. తేది లోపు మార్చుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 03 తేది నుండి ప్రతి రోజూ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిపి గారు తెలిపారు.

# నిషేధిత గంజాయిని రవాణా, సరఫరా,విక్రహించే చేసే వారిపై కూడా కేసులు నమోదు , పిడి యాక్ట్ అమలు చేయాలి.....

## -అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి....

## -సైబర్ క్రైమ్ బాదితులు కోల్పోయిన డబ్బు త్వరగా రీఫండ్ అయ్యే విధంగా చూడాలి....

## - పోలీస్ కమీషనర్ శ్రీ ఎం శ్రీనివాస్....






రామగుండం **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాలసబ్ డివిజన్ ఏసీపీ, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో కమీషనరెట్ లో వినియోగదారు ఇంటర్ఫేస్ కేసులు, గ్రేవ్ వినియోగదారు ఇంటర్ఫేస్ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం,ఎస్ సి /ఎస్ టి ,వినియోగదారు ఇంటర్ఫేస్ కేసులు, విమెన్ ఎగైనెస్ట్ కేసులు,లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం కేసుల పరిష్కారం,నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాలు యాక్ట్ కేసులపై రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ సమీక్షా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ. అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులోఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రియ ఆధారాలతో దర్యాప్తు చేయాలి, తద్వారా చట్టపరిధిలో నిందితులకి కఠినమైన శిక్షలు పడేలా చూడాలని అన్నారు.వినియోగదారు ఇంటర్ఫేస్ కేసులను పెండింగ్ లేకుండ త్వరగ విచారణ చేపట్టి కోర్టు లో చార్జీ షీట్ దాఖలు చెయ్యాలని ఆదేశించారు. ఇన్వెస్టిగేషన్, ప్రాసిక్యూషన్ లాండ్ అండ్ ఆర్డర్ లా గా విభజించి నెల వారి ప్రణాళిక ముందుగానే తయారు చేసుకొని ఒక ప్రణాళిక ప్రకారం పని చేయాలి, బ్లూ క్లోట్స్, పెట్రోల్ కార్ సిబ్బంది నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలి, పెట్రోలింగ్ సమయంలో పెట్రో కార్ లైంటింగ్ బ్లీంకర్స్, సైరన్ ఉపయోగించాలి, క్యూఆర్టీ సిబ్బందితో పోలీస్ రోబో డ్రెస్ తో స్కూల్స్, కాలేజీలు, పబ్లిక్ ఎక్కువగా ఉండే అయ్యే ప్రదేశాలలో, ముఖ్యమైన ప్రధాన కూడళ్లలో, అదేవిధంగా హైవే ప్రధాన రహదారుల పై క్యూఆర్టి టీం లతో విజిబుల్ పోలింగ్ నిర్వహించాలి. ప్రజలు ఆపదలో ఉపయోగించే డయల్ - 100 కాల్స్ పట్ల తక్షణమే నిర్ణీత సమయంలో స్పందించాలని , ఏలాంటి ఆలస్యం చేయకుండా సిబ్బంది లేదా అధికారులు సంఘటన స్థలానికి చేరి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పరిధిలో సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి ఉపయోగం ప్రాముఖ్యతపై పోలీస్ అధికారులు సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలి, సీసీ కెమెరాలు నేర పరిశోధనలు, నేరా నియంత్రణ లో ఎంతో ప్రధాన పాత్రను పోషిస్తాయి. సైబర్ బాధితులు కోల్పోయిన, హెూల్డ్ చేయబడిన డబ్బును త్వరగా బాధితుల ఖాతాలోకి చేరేవిధంగా కృషి చేయాలని, అందుకు సంభందించిన అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాల అని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బోర్డ్ లు, సూచికలు, సైన్ బోర్డ్ లు, రేడియం బోర్డ్ లు ఏర్పాటు చేయాలన్నారు.మూల మలుపుల దగ్గర హెచ్చరికల బోర్డ్ లు , స్పీడ్ లిమిట్ బోర్డ్ లు ,ఏర్పాటు చెయాలన్నారు. ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ప్రమాదాలు జరగడానికి గల కారణాలను గుర్తించి సమస్య పరిష్కారానికి చూడాలి, రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో రోడ్డు ప్రమాదాల శాతం తగ్గించాలి. వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రమాదాలు జరగకుండా గమ్యేస్తానానికి చేరుకునేలా చర్యలు చేపట్టాలి అన్నారు. గ్యాంబ్లింగ్, గుట్కా ,గంజాయి ,పేకాట, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు ఎట్టి పరిస్థితుల్లో తమ తమ పోలీస్ స్టేషన్ల పరిదిలో జరగకుండా చూడాలి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వేంటనే ఘటన స్థలంకి వెంటనే వెళ్ళాలి. పరిస్థితి లు అదుపులో ఉండేలాగా చూడాలి. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విజబుల్ పోలీసింగ్లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని, రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జి లు ,పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ,అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, మంచిరాల ఎసిపి ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, సిసి అర్బీ ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, మంచిర్యాల సబ్ డివిజన్ సిఐలు, ఎస్సైలు, పాల్గొన్నారు.

# ఈ నెల 31న డయాబెటిక్, బిపి వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య శిబిరం

రేపల్లె **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** రేపల్లె మరియు పట్టణ మరియు ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి రేపల్లెలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ దగ్గర గల సంజీవని ఎమర్జెన్సీ మరియు స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఈనెల ఆగస్టు 31వ తేదీన శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత డయాబెటిస్ మరియు బిపి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని డాక్టర్ వసంతం వీరరాఘవయ్య తెలియజేశారు గురువారంఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో షుగర్ వ్యాధిగ్రస్తులు, అధిక బీపీ గలవారు విచ్చేసి ఉచితంగా కన్సల్టేషన్ మరియు ఈసీజీ పరీక్ష చేయబడును. ఈ శిబిరంలో అత్యంత తక్కువ ధరకు కావలసిన రక్త పరీక్షలు చేయబడును .ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ బ్రాంచ్ సహకారంతో ఈ శిబిరం నిర్వహించబడుచున్నదన్నారు ప్రముఖ వైద్య నిపుణు లు డాక్టర్ ఎం మనోహర్ ఎండి వారి టీం ద్వారా ఈ శిబిరం నిర్వహించబడును .కాబట్టి ప్రజలందరూ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిన కూర్చున్నాము కోరుచున్నాము. సంజీవని ఎమర్జెన్సీ మరియు స్పెషాలిటీ హాస్పిటల్,

# బాలల సంరక్షణ కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలి.....

## -చట్ట వ్యతిరేక దత్తత్తులు జరగకుండా చర్యలు....

## -మిషన్ వాత్సల్య పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...




రామగుండం **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** మన జిల్లాలో బాలల సంరక్షణ కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మిషన్ వాత్సల్య కార్యక్రమ అమలు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి, సంబంధిత మహిళా శిశు దివ్యంగా సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. జిల్లాలోని వివిధ సిసిఐ లలో 6వ తరగతి చదువుతున్న పిల్లలందరినీ ఎంపిక చేసి రెసిడెన్షియల్ పాఠశాలల్లో అడ్మిషన్ ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న అనాథ పిల్లలు, సెమీ ఆర్ఫన్ పిల్లలో స్పాన్సర్షిప్ కు అర్హులైన పిల్లలను గుర్తించి వారి వివరాలు సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ బాల్య వివాహాలు జరగకుండా సంబంధిత



అధికారులు సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడ చట్ట వ్యతిరేక దత్తతలు జరగకుండా సంబంధిత ప్రకృతి ఆసుపత్రి సూపరింటెండెంట్ లతో సమన్వయం చేసుకోవాలని, గ్రామీణ బాలల పరిరక్షణ కమిటీలకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. బాలల పై జరిగే లైంగిక దాడులను నివారించేందుకు సంబంధిత వ్యవస్థలతో సమయం చేసుకుని పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్, మిషన్ వాత్సల్య స్కీమ్ సిబ్బంది , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సి ఎం డి బలరాం నాయక్ ను కల్సి పలు కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరిన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్





రామగుండం **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** బుధ వారం హైదరాబాద్ లో సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి , సమావేశంలో సింగరేణి భవిష్యత్ కార్యాచరణ , నూతన బొగ్గు గనుల ప్రారంభం , నూతన ఉద్యోగ కల్పన , కార్మికుల ఉద్యోగ రక్షణ , కార్మికుల సంక్షేమం వంటి వివిధ అంశాల పై చర్చించారు .అనంతరం సి ఎం డి బలరాం నాయక్ తో ప్రత్యేకంగా కల్సి పలు విషయాలపై రీప్రెజెంటేషన్స్ ఇచ్చారు. ముఖ్యంగా కార్మికుల లభాల వాట వెంటనే ప్రకటించాలని , 190/240 మాస్టర్లు పూర్తి చేసిన బదిలీ వర్కర్స్ కి వెంటనే జనరల్ మజ్దూర్ ప్రమోషన్ లెటర్స్ ఇవ్వాలని , సింగరేణి వ్యాప్తంగా గ్రీవెన్స్ సెల్ ను మరింత పటిష్టం చేయాలని, ఉత్పత్తి పరంగా ఉద్యోగులందరికీ అందరికీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ సిస్టమ్ ను ఏర్పాటు చేయాలని , మెడికల్ బోర్డ్ లో 24 నెలల నిబంధన తీసివేయాలి అని వెళ్లి ఫిట్ ఫర్ సెమ్ జాబ్ వచ్చిన వాళ్ళు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే 12 నెలలు ఉండాలి అనే నిబంధన తీసివేయాలని, సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రి లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని , ఎన్ -1 నిబంధన తిసులివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి , జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ , సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# వడ్డిముక్కల గ్రామ కార్యదర్శి పై ఫిర్యాదు..



పొన్నూరు **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు మండలం వడ్డిముక్కల గ్రామ కార్యదర్శి పై ఆ గ్రామస్తులు మండల ఈవోపీఆర్డి ప్రసాదరావుకు గురువారం ఫిర్యాదు చేశారు. గ్రామంలోని10 ఎకరాల విస్తీర్ణంలో గల చేపల చెరువు గత నాలుగు సంవత్సరాలుగా గ్రామపంచాయతీకి ఎలాంటి ఆదాయం రాకుండా గ్రామ సెక్రెటరీ చేతివాటం చూపించారని ప్రజల ఆరోపించారు. వీధి బల్బుల , ఇంటి పన్ను నీటి పన్ను గ్రామపంచాయతీ నిధులు అవకతవకలు జరిగినట్టుగా వారు తెలిపారు. ఈ అంశాలపై తగు విచారణ జరిపించి చర్యలు తీసుకోవాల్సిందిగా మండల అభివృద్ధి అధికారికి కూటమి శ్రేణులు వినతి పత్రం ఇచ్చారు. జనసేన గ్రామ నాయకులు చక్రధర్, షేక్ బుడే, టీ మార్కండేయులు,వి అమ్మ రావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఈనెల 31 నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ: కమిషనర్ రమేష్ బాబు.



పొన్నూరు ఆగస్టు 29 జనం రిపోర్టర్ : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ సామాజిక పెన్షన్లు పంపిణీ చేస్తున్న విషయం విధితమే.. వచ్చేనెల (సెప్టెంబర్) ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 31న పంపిణీ చేస్తున్నట్లు పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ఎం. రమేష్ బాబు మీడియాకు తెలిపారు. 1వ తారీకు ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందు 31న పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలోని ఆయా సచివాలయాల సిబ్బంది ఉదయం 5 గంటల నుంచి పంపిణీ చేస్తారని లబ్ధిదారులు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు..

# అంతర్ జిల్లా ఘరానా దొంగ అరెస్ట్..



పొన్నూరు ఆగస్టు 29 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పెదకాకాని పోలీస్ స్టేషన్లో గురువారం మంగళగిరి నార్త్ ఎస్ డి పి ఓ సిహెచ్ మురళీకృష్ణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. గుంటూరు ఫాతిమాపురం 1వ లైన్ కు చెందిన కురిచేటి సుబ్రహ్మణ్యం చెడు వ్యసనాలకు బానిసై వక్రమార్గంలో ఆదాయం సంపాదించాలని నిర్ణ యించుకొని దొం గతనాలకు అలవాటు పడ్డాడు. ఈ నేపథ్యంలో పల్నాడు, గుంటూరు జిల్లాల హైవేలపై ముఖానికి మాస్క్ వేసుకొని వాహన చోదకులను టార్గెట్ గా చేసుకొని వారికి ఏటీఎం పోయిందని మాయ మాటలు చెప్పి కత్తితో బెదిరించి వారి దగ్గర ఉన్న సొమ్మును తీసుకొని ఉడాయించేవాడని తెలిపారు. ఈనెల 22 రాత్రి గుంటూరు వైపు వెళుతున్న ఓ వ్యక్తిని ఆపి ఆపి 5600 రూపాయలు బెదిరించి తీసుకున్నట్టు తెలిపారు. సదరు వ్యక్తి ఫిర్యాదు మేరకు పెదకాకాని సిఐ టిపి నారాయణస్వామి దర్యాప్తు ప్రారంభించి గత బుధవారం అదుపులోకి తీసుకొని నగదు, బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు చేదించేందుకు సహకరించిన సిబ్బందిని మురళీకృష్ణ అభినందించారు.

# బాల్యవివాహాలను అరికడదాం: సి ఎ ఆర్ ఎఫ్.




పొన్నూరు ఆగస్టు 29 జనం రిపోర్టర్ : 18 సంవత్సరాల లోపు ఆడపిల్లకు, 21 సంవత్సరాల లోపు మగ పిల్లవాడికి వివాహం చేస్తే బాల్య వివాహ నిషేధ చట్టం2006 ప్రకారం 2సం. జైలు శిక్షతోపాటు లక్ష రూపాయలు జరిమానా విధించబడును చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (సి ఆర్ ఏ ఎఫ్) పొన్నూరు ప్రతినిధి డి. అక్కయ్య అన్నారు. గురువారం స్థానిక 1వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో బాల్యవివాహాల పై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల పరిధిలో తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని ఆయన వివిధ అంశాలను వివరించారు. కార్యక్రమంలో పొన్నూరు సెక్టార్ సూపర్వైజర్ శ్యామల పాల్గొన్నారు. అనంతరం బాల్య వివాహాలు నిషేధిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# హత్నూరు కేంద్రంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం..



పటాంచెరువ్ నియోజకవర్గం, ఆగస్టు 29 జనం రిపోర్టర్ :భారతీయ జనతా పార్టీ హత్నూర మండలం లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, విచ్చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి, అసెంబ్లీ కోకన్వీనర్ సతీష్ యాదవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు జగన్, హత్నూర మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్,మహిళా మోర్చా మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి కవిత రెడ్డి, శివంపేట్ మండల్ ప్రధాన కార్యదర్శి అసెంబ్లీ సభ్యత నమోదు ఇంచార్జ్ సుదర్శన్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు మహేష్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ శ్రీకాంత్, వివిధ మోర్చా అధ్యక్షులు ఉపాధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బీజేవైఎం నాయకులు, బిజెపి నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు...

# నేడు మూడు మండలాలకు విద్యుత్ సరఫరా అంతరాయం



రాజవొమ్మంగి, ఆగస్టు 29 జనం రిపోర్టర్ :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ లైన్లు మరమ్మతులు లైన్లుకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలు నరుకుతున్న కారణంగా (ట్రీ కటింగ్ ) వై.రామవరం, అడ్డతీగల,రాజవొమ్మంగి మండలాలకు ఉ.08.00 గం.నుండి మధ్యాహ్నం 1.00 గం.వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎండి యూసఫ్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి దివాకర్ లు తెలియజేశారు ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా వారు కోరారు

# రాజవొమ్మంగిలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో షష్టాబ్దీ ర్యాలీ




రాజవొమ్మంగి, ఆగస్టు 29 జనం రిపోర్టర్ :విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక సాయి బాబా ఆలయం వద్ద నుంచి 150 మంది భక్తులతో రంపచోడవరం డివిజన్ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కుమార్ రావు, రాజవొమ్మంగి వి హెచ్ పి ప్రఖండ ప్రముఖ్ బివిఎస్ఎన్ గుప్తా అధ్యక్షతన రాజవొమ్మంగి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా కుమార్ రావు, బివిఎస్ఎన్ గుప్తా మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో షష్టాబ్దీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు హిందూ ధర్మం పరిరక్షణకు విశ్వహిందూ పరిషత్ చేస్తున్న సేవలను కొనియాడారు ఈకార్యక్రమంలో బొదిరెడ్డి త్రిమూర్తులు,వంశీ రాజు,మువ్వల సురేష్, మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

# పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం.



పోలవరం ఆగస్టు 29 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా నవంబర్ నుండి పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభించి మొదటి దశ నిర్మాణం పూర్తి చేస్తామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. 12,000 కోట్లు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి మంజూరు చేస్తూ కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపటం పట్ల ఎంపీ హర్షం తెలిపారు. కాపర్ డామ్, డయాఫ్రమ్ వాల్ తో సహా పూర్తిస్థాయిలో గేట్ల నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. పోలవరం నిధులు మంజూరు కావటంలో చంద్రబాబు నాయుడు కృషి చాలా ఉందన్నారు. ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి, జలశక్తి మంత్రులను పలుమార్లు కలిశారన్నారు. రాష్ట్రం బాగుపడాలన్నా, పోలవరం పూర్తికావాలన్నా, తెలుగు వారు తల ఎత్తుకు తిరగాలన్నా ఒక్క చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యమవుతుందన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు నాయుడు పాత్ర ఎంతో ఉందని గుర్తు చేసారు. గత ప్రభుత్వ పాలన వల్ల రాష్ట్రం 25 సంవత్సరాలు వెనుకబడిందన్నారు. 12,127 వేల కోట్లతో పోలవరం ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణం పూర్తి చేయటానికి చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. అమరావతి నిర్మాణానికి 15,000 కోట్లు కేటాయింపు, పామాయిల్ రైతుల ప్రయోజనాలు కాపాడటానికి దిగుమతి సుంకం వేయబోతున్నారని, ఎన్నికల్లో చెప్పిన ప్రతి పనీ చేస్తామన్నారు. స్వర్ణాంధ్ర రాధసారథి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల తరపున ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# రాజ్యసభ సభ్యత్వానికి మోపిదేవి వెంకటరమణారావు రాజీనామా

## -వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కూడా రాజీనామా చేయ నున్న మోపిదేవి
## -తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోనున్న మోపిదేవి



రేపల్లె ఆగస్టు 29 జనం రిపోర్టర్ : రాష్ట్ర రాజకీయాల్లోనే ఒక వెలుగు వెలిగిన రాజకీయ నాయకుడు మోపిదేవి వెంకటరమణారావు రాజ్యసభ సభ్యత్వానికి వైఎస్ఆర్సిపి పార్టీకి రాజీనామా చేయడం రాష్ట్రంలో చర్చనీయంగా మారింది. గత కొంతకాలంగా మోపిదేవి వెంకటరమణారావు వైఎస్ఆర్సిపిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఎన్నో అవమానాలు ఎదుర్కొంటున్నని మనస్థాపానికి గురై రాజీనామా చేయడం జరిగిందని మోపిదేవి వెంకటరమణారావు ప్రస్తావిస్తున్నారు. కొంతమంది అభిమానులు మోపిదేవి రాజీనామాను స్వాగతిస్తూ ఆయన వెంటే మేము ఉంటామని ఇప్పటికే ప్రకటన చేస్తున్నారు. మరికొందరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి మోపిదేవి వెంకటరమణారావుకు ఎంతో సన్నిహితంగా ఉండేవారని రేపల్లె నియోజకవర్గంలో మోపిదేవి వెంకటరమణారావు శాసన సభ్యులుగా ఓడి పోయినప్పటికీ జగన్ మోహన్ రెడ్డి ఆయనను చేరదీసి మంత్రి పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని శాసనమండలి రద్దు అవుతున్న పరిస్థితుల్లో మోపిదేవికి స్థానం కల్పించేందుకు జగన్మోహన్ రెడ్డి రాజ్యసభకు ఎంపిక చేయడం జరిగిందని అటువంటి పరిస్థితుల్లో మోపిదేవి వెంకటరమణారావు పార్టీని వాడటం ఆ పార్టీకి ద్రోహం చేయడమేనని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. కానీ మోపిదేవి మాట్లాడుతూ తనకు మంత్రిగా అవకాశం కల్పించిన మాట యదార్థమేనని అయినప్పటికీ 2024 ఎన్నికలలో తనకు కానీ తన తనయుడికి కానీ సీట్ ఇవ్వాలని కోరినప్పటికీ పట్టించుకోకుండా వేరే వారికి సీట్ ఇవ్వడం బాధ కలిగించిందన్నారు 2024 ఎన్నికల ముందు నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనను ఎన్నో ఇబ్బందులకు గురి చేసిందని వాటిని ఎదుర్కొంటున్నప్పటికీ తనను ఇంకా అణ గదొక్కేందుకు పార్టీలో ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయని దానికి మనస్థాపం చెందిన నియోజకవర్గ ప్రజలు తనెంటో తన మనసు ఎలాంటిదో తన రాజకీయ ప్రస్తావన ఎలాంటిదో ఆ ప్రాంత ప్రజలకు తెలియంది కాదని ఆయన తెలియజేశారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు ఇటువంటి సమస్యలను ఎదుర్కొనలేదని ఆయన అన్నారు. రాజకీయంగా తనకు అనేక పదవులు వచ్చే అన్నారు వైయస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో తాను మంత్రిగా పనిచేసే అన్నారు కిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్లో తాను పనిచేశానని తెలియజేశారు తాను కాలేజీ నుండి విద్యాభ్యాసం పూర్తి చేసుకుని బయటకు వచ్చిన వెంటనే అప్పటి ఎంపీ సింగం బసవ పు న్నయ్య ప్రభుత్వాలంతో నిజాంపట్నం ఎంపీటీసీగా ఎంపీపి గా పని చేశానన్నారు అనంతరం కాంగ్రెస్ పార్టీలో రెండు పర్యాయాలు ఓడిపోయినప్పటికీ ప్రజలతోనే తాను ఉన్నా అన్నారు వరుసగా మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎంపిక అవడం జరిగిందని ఆ సమయంలో అనేక పదవులు తనను వరించాయఅన్నారు. తాను పార్టీ మారుతున్నందుకు కొంతమంది విమర్శించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను అన్నారు తనను నమ్ముకున్న వారు తన వెంట వచ్చేవారు తాను తీసుకున్న నిర్ణయం సక్రమమైనదేనని తనకు అండదండగా ఉండేందుకు నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియజేశారు గడిచిన 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఏనాడూ ఎవరిని నొప్పించలేదని అందరికీ అనుకూలంగా ప్రజలలో నాలుకల వ్యవహరించారని విలువలతో కూడిన రాజకీయం చేశానని ఆయన చెప్పుకొచ్చారు. తను రాజ్యసభ కు వెళ్లడం ఇష్టం లేక పోయినప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో రాజ్యసభకు వెళ్ళవలసి వచ్చిందని తాను ప్రజల మధ్యలోనే ఉండటం తనకిష్టమని అందుకే వైయస్సార్సీపి పార్టీ ఇచ్చిన రాజ్యసభ సభ్యత్వానికి తాను రాజీనామా చేశానని ఆయన తెలియజేశారు కొద్ది రోజుల్లో రేపల్లె నియోజకవర్గ తన అనునీయులతో సమావేశం ఏర్పాటు చేసుకొని వారి మద్దతును తీసుకుంటానని ఆయన తెలిపారు రాజకీయాలు ఎటువైపుమలుపు తిరుగుతున్నాయో వేచి చూడాల్సిందే

# ఆగస్టు 31న. జిల్లాలో డిప్యూటీ సీఎం పర్యటన....

## -డిప్యూటీ సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి...
## -రామగుండంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న డిప్యూటీ సీఎం...
## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం ఆగస్టు 29 జనం రిపోర్టర్ : ఆగస్టు 31న పెద్దపెల్లి జిల్లా రామగుండంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించ నున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి 9.45 గంటలకు రామగుండంలో ఏర్పాటు చేసే హెలి ప్యాడ్ కు చేరుకుంటారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 10:30 నిమిషాల వరకు టిఎస్ జెన్ కో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ సైట్ సందర్శిస్తారని, ఉదయం 10:30 నుంచి 10:45 వరకు గోదావరిఖని లో నిర్మించిన స్కిల్ సెంటర్ సెక్టార్ 2 ను ప్రారంభిస్తారని, ఉదయం 10.45 నుంచి 11.30 వరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి, అమృత్ 2 నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి అనంతరం జవహర్లాల్ నెహ్రూ స్టేడియం లో నిర్వహించే బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పాల్గొంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. డిప్యూటీ సీఎం ఉదయం 11:30 నుంచి 12:30 వరకు సింగరేణి ఆర్జి 1 లోని మేడిపల్లి మినీ ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ సందర్శిస్తారని , మధ్యాహ్నం 12.30 నుంచి 1.30 వరకు ఇల్లెందు అతిథి గృహంలో లంచ్ ఉంటుందని, అనంతరం డిప్యూటీ సీఎం మంచిర్యాల జిల్లా పర్యటనకు బయలు దేరుతారని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని డిప్యూటీ సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విజ్ఞాన్ యూనివర్సిటీలో వేడుకగా జాతీయ క్రీడా దినోత్సవం.




పొన్నూరుఆగస్టు 29 జనం రిపోర్టర్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో గురువారం ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముందుగా జాతీయ జెండాతో భారీ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ ఒలంపిక్ క్రీడల్లో దేశానికి వరుసగా మూడు సార్లు స్వర్ణపతకాలను అందించిన ఘనత ధ్యాన్‌చంద్‌కే దక్కుతుందన్నారు. ఆయన పేరుమీదనే భారత ప్రభుత్వం క్రీడల్లో అత్యున్నత పురస్కారమైన "మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న" అవార్డును క్రీడాకారులకు అందజేస్తుందన్నారు. విద్యార్థులందరూ ఆటల్లో పాల్గొనాలనే ఉద్దేశంతో విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మూడు సెమిస్టర్‌లలో స్పోర్ట్స్‌కు సంబంధించిన అంశాలకు మార్కులు కూడా కేటాయించామన్నారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, అనుకున్నది సాధించేదాకా కష్టపడి పనిచేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఎప్పుడు కూడా నిర్లక్ష్యంగా ఉండకుండా... ఎప్పుడు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, మెడల్స్‌ను అందజేసారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పొన్నూరు మునిసిపల్ కమిషనర్ గా రమేష్ బాబు



పొన్నూరు ఆగస్టు 29 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు మున్సిపల్ కమిషనర్ గా ఎం రమేష్ బాబు గురువారం మున్సిపల్ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన రమేష్ బాబు మీడియాతో మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలోని ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజల సహకారంతో పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది నూతన కమిషనర్ రమేష్ బాబు పుష్పగుచ్ఛాలతో ఆహ్వానించారు.

# ఘనంగా ఉపవాస ప్రార్థన

## సకాలంలో వర్షాలు కురవాలని కొండపై ప్రార్థన



కనిగిరి ఆగస్టు 29 జనం రిపోర్టర్ : కనిగిరి మండలం దిరుచవంచ గ్రామం కమ్మవారి పల్లి గ్రామంలోని ఎస్సీ పాలెం గ్రామ ప్రజలు గురువారం ఉపవాస పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సకాలంలో వర్షాలకు కురిసి సమృద్ధిగా పంటలు పండేటట్లు చూడాలని ఏసుప్రభుకు ప్రార్థించినట్లు సంఘ కాపరి కోలా యేసురత్నం తెలిపారు. ప్రతి సంవత్సరం ఆగస్టు మాసంలో వర్షాల కోసం ఈ ఉపాస పండగలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కోలావిలియం , కోలా చిన్నయ్య, చిన్న చిన్నయ్య, బాలసాని కృపానందం, పెద్ద చిన్నయ్య , కోలా పెద్దపేతురు, కోలా చంటి సింహాద్రి ఏలియా, బలసాని రవి, కొదమల అయ్యన్న, కోల రవీంద్ర బాబు, కోలా సమూయేలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# 30 న వనం -మనం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. ..మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు



పొన్నూరు ఆగస్టు 29 జనం రిపోర్టర్ : ఈనెల 30న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహోత్సవం వనం- మనం కార్యక్రమాన్ని పొన్నూరు పుర ప్రజలు విజయవంతం చేయాలని పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ఎం రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో ఉన్న 17 సచివాలయాల పరిధిలో మొక్కల పంపిణీ, మొక్కలు నాటడం కార్యక్రమం జరుగునని ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# శ్రీ రామ అభయాంజనేయ స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికలు పంపిణీ.



గుంటూరు జిల్లా,ఆగస్టు 29 జనం రిపోర్టర్ : పొన్నూరు మండలం కసుకర్రు గ్రామంలో శ్రీరామ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి పలువురు ప్రముఖులకు కసుకరు గ్రామ కమిటీ సభ్యులు ఆహ్వానం పత్రికలు అందించారు. గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, జనసేనపార్టీ రాష్ట్ర నాయకులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కాపు నాయకుడు దాసరి రాము లకు గురువారం జనసేన పార్టీ పొన్నూరు మండల అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు పట్టణ అధ్యక్షుడు షేక్ కరిముల్లా ఎలవర్తి కుమార్ గోపాలం అశోక్ కుమార్ సి కెనం వీరయ్యలు కలిసి ఆహ్వాన పత్రికలను అందించారు.

# సిఆర్టీ ఉపాధ్యాయులందరినీ విధుల్లోకి తీసుకోండి:ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి



రాజవొమ్మంగి, ఆగస్టు 29 జనం రిపోర్టర్ :అమరావతి సచివాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి,నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ లు అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో మరియు జిపిఎస్ పాఠశాల సిఆర్టిలుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పట్ల అమరావతి సచివాలయంలో ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ యస్ భార్గవి కి దృష్టికి తీసుకెళ్లారు వారి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు ఉద్యోగాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని,కొంతమంది సిఆర్టీలను విధుల్లోకి తీసుకొని,మరి కొంతమంది విధుల్లోకి తీసుకోకాకుండా ఉండటంపై ఆ ఉపాధ్యాయ కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉండటంతో అందర్నీ విధుల్లోకి తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వారి వెంట కె కృష్ణమూర్తి దొర,కె రణదీప్,లక్ష్మణ్,సిహెచ్ సత్యనారాయణ,డి ఎరుకు రెడ్డి తదితరులు ఉన్నారు

# నూజివీడు త్రిబుల్ ఐటీ లో విద్యార్థుల ఆకలి కేకలు, ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులలో అస్వస్థత....

## అర్ధరాత్రి వరకు త్రిబుల్ ఐటీ లోనే మంత్రి పార్థసారథి...



నూజివీడు,ఆగస్టు 29 జనం రిపోర్టర్ : నూజివీడు త్రిబుల్ ఐటీ లో విద్యార్థులు గత వారం రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురైనట్లు తెలియడంతో అధికార యంత్రాంగం మంత్రి నారా లోకేష్ ట్విట్ తో పూర్తిస్థాయిలో త్రిబుల్ ఐటీ లో విచారణ చేపట్టారు.. ఈ సందర్భంగా డిఎంహెచ్వో పిల్లల అనారోగ్యానికి కారణం మెస్ లలో అసలు శుభ్రత, నాణ్యత లేవని వీటివల్ల పిల్లలు అనారోగ్యాలకు గురై వాంతులు, కడుపు నొప్పులతో అస్వస్థతలకు గురైనట్లు తెలిపారు.. విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఇన్చార్జి మంత్రి, నూజివీడు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి పుటాహుటిన త్రిబుల్ ఐటీ కి అకస్మాత్తుగా విచ్చేసి మెస్ లను , వారు వాడే ఆహార పదార్థాల నాణ్యతను , శుభ్రతను పరిశీలించి నిర్వాహకులపై ఆ గ్రహం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా త్రిబుల్ ఐటీ కి విచ్చేసిన మంత్రికి విద్యార్థులు చాలా సమస్యలను పూర్తిస్థాయిలో తెలియజేశారు.. అర్ధరాత్రి 12 గంటల వరకు కూడా నూజివీడు త్రిబుల్ ఐటీ లో విద్యార్థుల సమస్యలను ఓపిగ్గా వింటూ ప్రతి సమస్యకు పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకుంటానని విద్యార్థులకు మంత్రి పార్థసారథి హామీ ఇచ్చారు.. అనంతరం త్రిబుల్ ఐటీ అధికారులతో అర్ధరాత్రి 1.30 నిమిషాల వరకు చర్చలు జరిపి పూర్తిస్థాయి నివేదిక కావాలని, త్వరలో మళ్లీ వస్తానని బాధ్యులపై చర్యలు తీసుకునేలా నివేదిక సమర్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.. అయితే మంత్రి విచ్చేసిన తర్వాతి రోజు కూడా మెస్ లలో ఆహారం నాణ్యతలో ఎటువంటి మార్పులేదని విద్యార్థినీ ,విద్యార్థులు చెబుతున్నారు.. విద్యార్థులు భోజనం చేసే చోటే కుక్కలు స్వైర విహారం చేయడం, భోజనాలలో గుట్కా ప్యాకెట్లు రావడం, కోడిగుడ్లలో నుండి నీళ్లు రావడం, కుళ్లిపోయిన మాంసం పెట్టడం ఇలా చాలా జరుగుతున్నాయని పిల్లలు వాపోతున్నారు.. తాము ఇవి తినలేక ఒక్కొక్కసారి తినకుండానే నిద్రిస్తున్నామని విద్యార్థులు తమ బాధను పాత్రికేయులకు తెలియజేస్తున్నారు.. ఈ సమస్యను ప్రస్తుత మంత్రి నారా లోకేష్ ఏ విధంగా పరిష్కరిస్తారో అని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు..

## వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న డాక్టర్ దద్దాల

### -వివాహ మరియు గృహప్రవేశలలో పాల్గొన్న దద్దాల


### -కార్యకర్తలకు అండగా ఉంటానన్న దద్దాల నారాయణ



కనిగిరి **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** కనిగిరి నియోజకవర్గం వైఎస్ ఆర్సిపి ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ గురువారం పలు కార్యామాలలో పాల్గొన్నారు. పిసి పల్లి మండలం వెంగలాయపల్లి గ్రామం ఎస్సి కాలనికి చెందిన కుదుముల యేసేబు కుమారుడి పరిచుద్ధ వివాహ వేడుకల్లో పాల్గొని వదు, వరులను ఆశీర్వదించారు. అదే గ్రామంలో నివసించుచున్న వైసిపి కార్యకర్త గునుపూడి చిన్న మాలకొండయ్య ఇటీవల అనారోగ్యంతో భాదపడుతుండగ ఆయనను పరామర్శించారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసాకలిపించారు. కనిగిరి మండలం బడుగులేరు పంచాయతీ మాజీ సర్పంచ్ రమణమ్మ నూతన గృహ ప్రవేశంలో ఆయన పాల్గొన్నారు. ఈయన వెంట ఆయా మండల మరియు గ్రామపార్టీ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు,పతకం సాధించిన సిటీస్టైల్ జిమ్ క్రీడాకారుడు-

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్.



ఎటపాక **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశి అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు వాజేడు మండలం ఇప్పగూడెంకు చెంది దినసరి కూలీగా పనిచేస్తున్న యువకుడిని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ తరపున ప్రోత్సహించి జాతీయస్థాయిలో గెలుపొంది, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విషయం జిల్లా వాసులకు విధితమే. యూరప్ ఖండంలో మాల్టా దేశంలో జరిగే ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 7 వరకు జరిగే అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనాలంటే ప్రతి క్రీడాకారుడు2, 10,000/- రూపాయలను పవర్ లిఫ్టింగ్ ఇండియాకు చెల్లించవలసి ఉండగా, నిరుపేద గిరిజన బిడ్డ అయిన మోడెం వంశీ వెళ్లలేక చేతులెత్తేశాడు. ఈ విషయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ దృష్టికి రాగా మోడెం వంశీని ఎలాగైనా భారతదేశం తరుపున అంతర్జాతీయ స్థాయి పోటీలకు పంపాలని కంకణం కట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు, ప్రెసిడెంట్ భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి, భద్రాచలం పట్టణంలో మరియు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసి విరాళాలు సేకరించి పంపడం జరిగింది. ఆగస్టు 28న మాల్టా దేశంలో జరిగిన 66 కేజీల జూనియర్స్ విభాగంలో బెంచ్ ప్రెస్ 140 కేజీలు, స్క్వాట్స్ 280 కేజీలు, డెడ్ లిఫ్ట్ 242.5 కేజీలు టోటల్ గా 662.5 కేజీల బరువు ఎత్తి బంగారు పతకాన్ని సాధించి అంతర్జాతీయ స్థాయిలో మాల్టా దేశంలో భారతదేశ త్రివర్ణ పతకాన్ని ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా మోడెం వంశీ ఫోన్ ద్వారా తనకు ఆర్థిక సహాయం అందించిన, ఐటీడీఏ పిఓ రాహుల్ గారికి,భద్రాచలం ఎమ్మెల్యే, డాక్టర్ తెల్లం వెంకట్రావు గారికి, మరియు భద్రాచలం డాక్టర్స్ కి, తనకు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## జర్నలిస్ట్,సినీ,టీవీ ఆర్టిస్ట్ వెలది రఘు కుమార్ కన్నుమూత.



ఎటపాక **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :**మాజీ జర్నలిస్ట్,సినీ,టీవీ ఆర్టిస్ట్ వెలది రఘు కుమార్(56)గురువారం చెన్నైలో కన్నుమూశారు.అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక (ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాచలం) మండలం నెల్లిపాక గ్రామానికి చెందిన రఘుకుమార్ గతంలో రాజమండ్రి,గుంటూరు లో ఈనాడు విలేఖరి గానూ,ఆ తర్వాత సినీ మ్యాగజైన్ సితార వార పత్రిక కు చెన్నై,హైదారాబాద్ లో సబ్ ఎడిటర్ గానూ పనిచేశారు.సినీ పత్రికలో పని చేస్తున్న సమయంలో ప్రముఖ దర్శకులు జంధ్యాల ప్రోత్సాహంతో ఆయన దర్శకత్వం వహించిన "హుష్ గప్ చుప్"చిత్రం ద్వారా రఘు "డుంబు" పేరుతో సినీరంగ ప్రవేశం చేశారు.బాలకృష్ణ నటించిన భైరవ ద్వీపం,దాసరి దర్శకత్వం వహించిన "కంటే కూతుర్నే కనాలి", కృష్ణంరాజు నటించిన పల్నాటి పౌరుషం,వెంకటేష్ నటించిన చిత్రం తో పాటు పలు సినిమాల్లో నటించారు.అలాగే దూర దర్శన్ తో పాటు పలు టీవీ సంస్థలు నిర్మించిన 70,80 సీరియల్స్ లోనూ నటించారు.అదేవిధంగా "అమ్మ" అనే డైలీ సీరియల్ లోనూ సీరియల్ చివరి వరకూ నటించి అందులోని "ఏకాక్షి" పాత్ర ద్వారా మంచి పేరు తెచ్చుకున్నారు.కాగా గత ఏమిదేళ్ళ క్రితం పక్షవాతంతో అనారోగ్యానికి గురైన రఘు కుమార్ గురువారం ఛాతీ నొప్పితో కన్నుమూశారు.ఇలావుంటే ఉమ్మడి భద్రాచలం ప్రాంత వాసులకు సుపరిచితుడైన రఘు అకాల మరణం పట్ల పలువురు సహ జర్నలిస్టులు,ఆత్మీయులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.కాగా మృతుడు రఘు కుమార్ సోదరులైన వెలది కృష్ణ కుమార్,వెలది శ్రీనివాసరావు(వివిఎస్)లు కూడా ప్రస్తుతం జర్నలిస్టులు గా కొనసాగుతున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పాఠశాల కమిటీల ఎన్నికలు



నార్పల **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలకు చెందిన పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ ల ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. గతంలో రెండుసార్లు తగిన కోరం లేక వాయిదా పడ్డ ఎస్ఎంసి ఎన్నికలు గురువారం ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డాయి. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల చైర్మన్గా ఆలమూరు ప్రసాద్, వైస్ చైర్మన్ గా సునీత ఎన్నికయ్యారు. ప్రభుత్వ బాలికల పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్గా ప్రకాష్ నాయుడు, వైస్ చైర్మన్ గా అనసూయ ఎన్నికయ్యారు. పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యుల చేత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవి, నగేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. పాఠశాల నిర్వహణ కమిటీల చైర్మన్లు మాట్లాడుతూ.. తమ శక్తి వంచన లేకుండా పాఠశాలలను అభివృద్ధి పథంలో నడుపుతామని తెలిపారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా మాజీ సీఎం జగన్ రెడ్డి



నార్పల **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** గత నెల జూన్ 27 వ తేదీ టీడీపీ కార్యకర్తల దాడిలో మృతి చెందిన వైస్సార్సీపీ నాయకుడు ఎరికలయ్య (55) కుటుంబానికి అండగా నిలుస్తూ వైస్సార్సీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.పుట్లూరు మండలం కోమటికుంట్ల గ్రామంలో మృతుని కుటుంబానికి పార్టీ నుంచి వచ్చిన రూ.5 లక్షలు చెక్కును,తన వంతు సహాయంగా లక్ష రూపాయలను అనంతపురం వైస్సార్సీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డి పంపిణీ చేశారు.ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ..పార్టీ ఆవిర్భావం నుంచి ఎరికలయ్య పార్టీ కోసం చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు.వైస్సార్సీపీ ప్రతి కార్యకర్తలకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ఎంపిపి రాఘవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాకు న్యాయం చేయండి ...చిత్రహింసలకు గురిచేసిన మడ్డి ఎల్లయ్య గౌడ్,తోపాటు ఆయన అనుచరులను అరెస్ట్ చేయించండి...

### తెలంగాణ రాష్ట్ర డిజిపి కి ఎస్సీ ఎస్టీ కమిషన్, మహిళా కమిషన్, మానవ హక్కుల కమిషన్ కు, ఫిర్యాదు చేసిన జనగామ స్వప్న.....



రామగుండం **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో నివాసం ఉండే, సింగరేణి ఆర్ జీ,వన్ లో కార్మికురాలుగా పనిచేస్తున్న జనగామ స్వప్న, గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డీజీపీ జితేందర్ రెడ్డి, తెలంగాణ,రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాల, కమిషన్లకు, ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు, మడ్డి ఎల్లయ్య, గౌడ్, అతని అనుచరులపై, ఫిర్యాదు చేశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ వెల్ఫేర్, అసోసియేషన్ నాయకుల,ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ రెడ్డి, తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, వెంకటయ్య, కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, తెలంగాణ ప్రభుత్వ మహిళా కమిషన్ చైర్మన్, నేరెళ్ల శారద,మానవ హక్కుల కమిషన్, నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్, డైరెక్టర్, ను కలిసి వినతి పత్రాలు అందజేశారు. తనను ప్లాన్ ప్రకారం మడ్డి ఎల్లయ్య అతని అనుచరులు,, తిలక్ నగర్ లో తన ఇంటిలో బర్త్డే సెలబ్రేషన్ చేసుకుంటున్నా తనను ఇంటి నుండి బస్టాండ్ కాలనీకి తీసుకువచ్చి, చిత్రహింసలకు గురిచేసి, కులం పేరుతో దూషించి కొట్టి తిట్టిన వారిపై ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, వాళ్లకు బెయిల్ వచ్చే విధంగా సెక్షన్లు ఉపయోగించారని ఆమె కమిషన్,కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. మడ్డి ఎల్లయ్య తన అనుచరులు తనను కులం పేరుతో తిడుతూ , కొట్టి రక్తం కారే టట్లు గాయపరిచి కొట్టారని ఫిర్యాదుల పేర్కొన్నారు. తనను చంపేందుకు ప్రయత్నించిన మడ్డి ఎల్లయ్య అతని కొడుకు అతని అనుచరులపై కేసు పెట్టినప్పటికీ వారిని అరెస్టు చేయకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె తన ఫిర్యాదుల పేర్కొన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, రాష్ట్ర కమిటీ కేంద్ర కమిటీ కూడా, జనగామ స్వప్నకు న్యాయం చేయాలని బాధితులను తక్షణమే అరెస్టు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని, వివిధ కమిషన్ చైర్మన్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధితురాలు జనగామ స్వప్న తో పాటు ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర అధ్యక్షులు కడారం వినయ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ ముఖ్య సలహాదారులు, పులి మోహన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంపెల్లి సతీష్, బేగరీ రాజు పెద్దపల్లి జిల్లా కన్వీనర్, లంక సదయ్య,, రాష్ట్ర కార్యదర్శులు, వై యాదగిరి, తొండ యాదయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు బడికల కృష్ణ, ఆర్జీ,వన్ ఉపాధ్యక్షులు జనగామ నరసయ్య, ఆర్ జి వన్ కార్యదర్శి దుర్గం శంకర్, ఆర్జీవన్ ఏరియా కమిటీ నాయకులు ఆర్నా కొండ రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భూపెల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధి ఎంచుకోవడం హర్షణీయం:

### టీ టైం షాప్ ని ప్రారంభించిన - నీలం మధు ముదిరాజ్.





పటాన్ చెరువు నియోజకవర్గ **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి ఎంచుకొని వ్యాపార రంగంలోకి ప్రవేశించడం హర్షనియమని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం పటాన్ చెరువు మండలం పెద్దకంజర్ల గ్రామానికీ చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు సత్యానారాయణ గారు ఏర్పాటు చేసిన టీ టైం షాప్ ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా తమ సొంత కాళ్లపై తాము నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు.ఎన్ఎంఆర్ యువసేన సభ్యుడు ప్రారంభించిన ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆయన అభిలాషించారు.ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, సంజీవ రెడ్డి,నరేష్ రెడ్డి, లక్ష్మణ్, యాదయ్య గౌడ్,నాగరాజు,ముత్యాలు,నాగభూషణం, లక్ష్మణ్, బాబు, విష్ణువ్ కుమార్,శ్రీనివాస్ ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల పోషణ నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు....

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** వృద్ధాప్యంలోని తల్లిదండ్రుల పోషణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ధర్మారం మండలం పైడి చింతపల్లి గ్రామానికి చెందిన గడ్డం బాపు రెడ్డి తన కుమారుడైన శ్రీ గడ్డం స్వామి రెడ్డి తన బాగోగులు చూసుకోవడం లేదని , శ్రీయుత రెవెన్యూ డివిజనల్ అధికారి, పెద్దపల్లి గతంలో జారీ చేసిన ఉత్తర్వులను పాటించడం లేదని, కావున గడ్డం స్వామి రెడ్డికి గతంలో బదిలీ చేసినటువంటి దాన సెటిల్ మెంట్ దస్తావేజు (గిఫ్ట్ డీడ్) ను రద్దు చేయుటకు దరఖాస్తును సమర్పించారు. అట్టి దరఖాస్తును అప్పీలుగా స్వీకరించి ఇరు వర్గాలకు నోటీసులు జారీ చేసి కలెక్టర్ కార్యాలయములో విచారణ జరుపగా, శ్రీ గడ్డం స్వామి రెడ్డి పెద్దపల్లి ఆర్డీవో ఉత్తర్వులను అమలు చేయటంలో నిర్లక్ష్యం వహించారని ధ్రువీకరించి , తన తండ్రి గడ్డం బాపు రెడ్డి కోరిక మేరకు, తల్లితండ్రులు వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 క్రమము గడ్డం బాపు రెడ్డి తండ్రి రాజి రెడ్డి గతంలో చేసిన దాన సెటిల్ మెంట్ దస్తావేజు (గిఫ్ట్ డీడ్) లోని స.నెం. 139, 164/ఎ , 165/2, 165బి విస్తీర్ణం (0.2050), (0.13), (4.12), (1.00) మొత్తం ఎ. (6.0550) గుంటల భూమిని గడ్డం స్వామి రెడ్డి పేరిట నుండి రద్దు చేసి తిరిగి గడ్డం బాపు రెడ్డి తండ్రి రాజి రెడ్డి పేరిట బదిలీ చేయుటకు నిర్ణయించామని అన్నారు.అదే విధంగా గడ్డం బాపు రెడ్డి పోషణకు ప్రతి నెలా వారి పిల్లలు స్వామి రెడ్డి సింగిరెడ్డి లత పది వేల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ చేయవలసిందిగా ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమలు చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జన్మనిచ్చిన తల్లితండ్రుల బాగోగులను చూసుకోవాల్సిన భాధ్యత వారి సంతానం పై ఉంటుందని, వారిని నిర్లక్ష్యం చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బదిలీలపై కలెక్టర్ ని కలిసిన నాలుగవ తరగతి ఉద్యోగులు



కాకినాడ జిల్లా, జగ్గంపేట,**ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** కాకినాడ జిల్లా ప్రస్తుతం జరుగుతున్న నాల్గవ తరగతి ఉద్యోగుల బదిలీలపై గురువారం వారు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ను కలిశారు. ఏపీ జెఏసి జిల్లా అధ్యక్షులు పితాని త్రినాథ్, మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రెవిన్యూ అసోసియేషన్ ట్రెజరర్ ఎస్.రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఆల్ ఆంధ్రప్రదేశ్ నాల్గవ తరగతి ఉద్యోగుల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఆల్ క్లాస్ ఫోర్ అధ్యక్షులు సవరపు చిన పాపారావు, జిల్లా కార్యదర్శి ఖండవల్లి చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి కొప్పిశెట్టి కృష్ణ, కాకినాడ పట్టణ అధ్యక్షులు ముక్కే రామకృష్ణ కలెక్టర్ ను కలిసి బదిలీలపై మాట్లాడారు.

## దొంతన్ పల్లీ ఐబీఎస్ కాలేజీ ఆవరణంలో ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన నక్క వెంకటేష్ దయానంద్ వారి నూతన టీ పాయింట్ ను ప్రారంభించిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేనా భీమ్ భరత్..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** శంకర్పల్లి మండల పరిధిలోని దొంతనపల్లి ఐబీఎస్ కళాశాల ఆవరణ ముందు టీ పాయింట్ షాపును ప్రారంభించిన చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామెన భీమ్ భరత్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కళాశాల ముందు టీ పాయింట్ పెట్టడం చాలా సంతోషకరమైన విషం ఎందుకనగా విద్యార్థులు కళాశాలకు వెళ్లి చదువును మతిమరిపే గుర్తు చేయాలంటే టీ తాగినప్పుడు కొంచెం మైండ్ ఫ్రెష్ గా ఉంటాదని లేనిపోని ఆలోచనలు ఫ్రీ కావాలంటే టీ తాగడం మంచిదని ఆయన అన్నారు. అందుకని టీ.. పాయింట్ నిర్వహించిన పొద్దుటూరి గ్రామానికి చెందిన దయానంద వెంకటేశ్లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన నక్క వెంకటేష్ మరియు గోపులారం కి నర్సనోళ్ల జయంత్ , సురేందర్, కుమార్, రవి, మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు......

## కొయ్యలగూడెం ఎస్పై చంద్రశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి మహిళా నాయకులు



కొయ్యలగూడెం **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా కొయ్యలగూడెం,మండలం టిడిపి టౌన్ సెక్రటరీ నల్లపర్తి ఝాన్సీ రాణి, పోలవరం నియోజకవర్గం మహిళా ఉపాధ్యక్షురాలు కాకి లక్ష్మి మర్యాదపూర్వకంగా ఎస్సైని కలిశారు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. లా అండ్ ఆర్డర్ మెరుగుపరచడం, మహిళలపై జరుగుతున్న దాడుల పట్ల అండగా ఉండాలని కోరడం జరిగింది. మీరు ముందుండి అన్ని విధాల మహిళలకు రక్షణగా ఉండాలని ఎస్సై చంద్రశేఖర్ని కోరడం జరిగింది. కొయ్యలగూడెం మండల కూటమి మహిళ నాయకుల తరఫున శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామని ఆమె అన్నారు.

## 2025 పై రాజకీయ ప్రతినిధులతో సమావేశం.



పొన్నూరు **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ ఎస్ ఆర్ 2025 కు సంబంధించి పొన్నూరు తహశీల్దార్ కార్యాలయంలో గురువారం చేబ్రోలు తహసిల్దార్ కే శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.సమావేశం లో అన్ని క్లైములకు సంబంధించి విచారణను బి ఎల్ ఓ లు పారదర్శకం గా నిర్వహించి పరిష్కరించవలెనని పార్టీల ప్రతినిధులు కోరారు.ఇంటింటి సర్వే సమయంలో విచారణను స్పష్టంగా నిర్వహించి, సంబంధిత క్లైములను వెంటనే దాఖలు చేయాలని అన్నారు. స్థానికంగా నివసించనటువంటి వారి ఓట్లు తీయవలెనని వారు సూచించారు.17 సం, 18 సం. 19 సం. ల వయస్సు కలిగిన ప్రాస్పెక్టివ్, యంగ్ ఓటర్లు అందరినీ తప్పక ఎన్రోల్ చేస్తున్నట్లు తహసిల్దార్ శ్రీనివాస శర్మ తెలిపారు.ఈ వారంలో దాఖలైన అన్ని క్లైముల వివరములను సదరు పార్టీల ప్రతినిధులకు అందజేశారు.సమావేశములో పొన్నూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి ఫణి కుమార్ కార్యాలయ సిబ్బందితో పాటు తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన, బహుజన సమజ్ వాదీ పార్టీ, సీపీఐ, వైఎస్ఆర్ సీపీ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 2025 పై రాజకీయ ప్రతినిధులతో సమావేశం.

పొన్నూరు **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ ఎస్ ఆర్ 2025 కు సంబంధించి పొన్నూరు తహశీల్దార్ కార్యాలయంలో గురువారం చేబ్రోలు తహసిల్దార్ కే శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.సమావేశం లో అన్ని క్లైములకు సంబంధించి విచారణను బి ఎల్ ఓ లు పారదర్శకం గా నిర్వహించి పరిష్కరించవలెనని పార్టీల ప్రతినిధులు కోరారు.ఇంటింటి సర్వే సమయంలో విచారణను స్పష్టంగా నిర్వహించి, సంబంధిత క్లైములను వెంటనే దాఖలు చేయాలని అన్నారు. స్థానికంగా నివసించనటువంటి వారి ఓట్లు తీయవలెనని వారు సూచించారు.17 సం, 18 సం. 19 సం. ల వయస్సు కలిగిన ప్రాస్పెక్టివ్, యంగ్ ఓటర్లు అందరినీ తప్పక ఎన్రోల్ చేస్తున్నట్లు తహసిల్దార్ శ్రీనివాస శర్మ తెలిపారు.ఈ వారంలో దాఖలైన అన్ని క్లైముల వివరములను సదరు పార్టీల ప్రతినిధులకు అందజేశారు.సమావేశములో పొన్నూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి ఫణి కుమార్ కార్యాలయ సిబ్బందితో పాటు తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన, బహుజన సమజ్ వాదీ పార్టీ, సీపీఐ, వైఎస్ఆర్ సీపీ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లీ మండలం సింగాపురం గ్రామంలో సి సి రోడ్లను చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్




వికారాబాద్ జిల్లా **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** శంకర్పల్లి మండల పరిధిలోని సింగపురం గ్రామంలో సీసీ రోడ్లను పరిశీలించిన చేవెళ్ల ఇన్చార్జి పామిన బీమ్ భరత్ పరిశీలించి గ్రామ సగం వరకే సాంక్షన్ అయినా రోడ్డు ను గ్రామం చివరి వరకు వేయిస్తామని దీనికి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ...మరియు వీరితో పాటుగా పాల్గొన్న కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి ,టొపిక్ భాయ్ , ఎం డీ అజాజ్ , బద్దం కృష్ణ రెడ్డి, రవీందర్ రెడ్డి ,ప్రశాంత్ తదితర సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలులో అగ్నిప్రమాదమంటూ పుకార్లు...



రైలులో అగ్నిప్రమాదమంటూ పుకార్లు వచ్చాయి. దీంతో రైలు రన్నింగ్‌లో ఉండగానే అనేక మందిం ప్రయాణికులు కిందకు దూకేశారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బిల్‌పూర్ సమీపంలో చోటుచేసుకుంది. అగ్నిప్రమాదం చోటుచేసుకుందన్న పుకార్లతో భయాందోళనలకు గురైన కొంతమంది ప్రయాణికులు కదులుతున్న రైల్లోంచి కిందికి దూకేశారు. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. రైల్వే పోలీసులు వెల్లడించిన వివరాల మేరకు.. హౌరా - అమృత్‌సర్ ఎక్స్‌ప్రెస్ రైలు బరేలీలోని బిల్‌పుర్ స్టేషన్‌కు చేరుకున్న సమయంలో.. ఓ జనరల్ బోగీలో మంటలు చెలరేగినట్లు వదంతులు వ్యాప్తించాయి. దీంతో గుర్తుతెలియని వ్యక్తులు ఎమర్జెన్సీ చైను లాగారు. అంతలోనే అగ్నిప్రమాదం భయంతో పలువురు ప్రయాణికులు కదులుతున్న రైలులోనుంచి కిందికి దూకేశారు. ఈ ఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. రైలులో కొంతమంది ఆకతాయిలు అగ్నిమాపక పరికరాన్ని వినియోగించారని.. దీంతో మంటలు చెలరేగినట్లు భావించిన ప్రయాణికులు కిందికి దూకేశారని తొలుత అధికారులు పేర్కొన్నారు. 12 మందికి గాయాలైనట్లు తెలిపారు. ఈ ఘటనపై ఆర్పీఎఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

## పొన్నూరు రూరల్ ఎస్సైగా కిరణ్ బాబు..



పొన్నూరు **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా జీ. కిరణ్ బాబు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించాడు. గతంలో ఎస్ఐగా పనిచేసిన బండ్ల భార్గవ్ బదిలీ కావడంతో జీ .కిరణ్ బాబు పొన్నూరు రూరల్ ఎస్సైగా బదిలీపై వచ్చినట్లు ఆయన మీడియాకు తెలిపారు. రూరల్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలు పరిరక్షిస్తానని తెలిపారు. ప్రజలు రూరల్ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. స్టేషన్ సిబ్బంది ఎస్సై కిరణ్ బాబుని పుష్పగుచ్చాలతో ఆహ్వానించారు.

## మీడియా ధైర్యంగా పనిచేయాలి

-రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము..!!

-ప్రసారమాధ్యమాలు ధైర్యంగా పనిచేయాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మసూచించారు.



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** పిటిఐ 77 వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం వార్తా సంస్థల ఏడిటర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఒత్తిళ్లకు లొంగకుండా....ఎవరికి భయపడకుండా ప్రజలకు నిజాలు తెలియజేయాలని అన్నారు. దేశాన్ని, సమాజాన్ని సక్రమంగా తీర్చిదిద్దటంలో ఫోర్త్ ఎస్టేట్ పాత్రఅత్యంత కీలకమని పేర్కొన్నారు. మీడియా ఎల్లప్పుడూ సత్యానికే అండగా ఉండాలి. సత్యం మార్గం నుంచి పక్కకు వెళ్ళొద్దన్నారు.

## పూనెం ఆదిత్య ఆధ్వర్యంలో మర్రిగూడెం గట్టుగూడెం రోడ్ కల్వర్టు పనులు పరిశీలన



టీ నర్సాపురం **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టి .నరసాపురం మండలం మర్రిగూడెం గట్టు గూడెం వరకు రోడ్డు ఇటీవలే శాంక్షన్ అవ్వడం జరిగింది. కలవాట్లు, పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,ఆదేశాల మేరకు నాయకులు అందరు కలిసి నాణ్యతను పరిశీలించారు. రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని కోరడం జరిగింది. ప్రజలు ఎవరు ఇబ్బందులకు గురి అవ్వకుండా రోడ్డు త్వరగా పూర్తిచేసి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా రోడ్డు ప్రారంభించాలని ఆయన అన్నారు. మర్రిగూడెం పంచాయతీ మీద ప్రత్యేకమైన అభిమానం ఎమ్మెల్యేకి ఉందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి మర్రిగూడెం రోడ్డుకి మోక్షం కలిగిందని ఆయన అన్నారు. అలాగే రానున్న రోజుల్లో పంచాయతీలో ఏ సమస్య ఉన్న రోడ్లు డ్రైనేజీలు మంచినీటి సమస్య అన్ని కూడా ఎమ్మెల్యే ద్వారా పరిష్కరించుకుంటామని గ్రామ ప్రెసిడెంట్ పూనం ఆదిత్య అన్నారు ఈ కార్యక్రమంలో మర్రిగూడెం గ్రామ ప్రెసిడెంట్ జనసేన, ఆదిత్య, ధారబోయిన వెంకట్రావు, నారం బుజ్జి, సోడం రాజేష్, కాకా శివ, తొట్టి మహేష్, మడకం కృష్ణ, తొట్టి మంగరాజు, పూనేం కళ్యాణ్, ధారబోయిన నాగేంద్ర, టిడిపి నాయకులు, పొట్ట రామారావు, కుంజ లోకేష్ రావు, కొంజ ఆనంద్, తుట్టి నాగేశ్వరావు, కుంజ వీరాస్వామి, సోడిం మురళి, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## తెలుగు భాషా దినోత్సవం..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** తెలుగు భాషా దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 29న జరుపుకుంటారు. గిడుగు రామమూర్తి పంజాబీ భాషా శాస్త్రవేత్తలైన గురుముఖ్ సింగ్ ముసాఫిర్ తెలుగు భాషా నిర్మాతగా భావించిన కారణంగా ఈ రోజును తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటారు. గిడుగు రామమూర్తి పుట్టిన రోజైన ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా సేవకులకు పురస్కారాలు ప్రదానం చేస్తారు. శరవేగంగా పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం,నాగరికత,పర భాషా వ్యామోహం వల్ల మన తెలంగాణ తేనెలొలుకు తీయ తీయని తెలుగు మాండలిక పద సంపదకు పర భాషా వ్యామోహమనే తెగులు సోకి కనుమరుగవడం కదు శోచనీయం. పర భాషీయులైన విదేశీయులు సైతం మన తెలుగు పట్టం కట్టి నెత్తిన పెట్టుకొని బ్రహ్మ రథం పట్టిన సంగతిని మరచి పరభాషను నెత్తిన మోస్తూ కమ్మనైన అమ్మ భాషను విస్మరించడం విచారకరం. ఏ ప్రాంతం వారికైనా అసలు సిసలైన జీవ భాష మాండలిక భాషనే అని చెప్పక తప్పదు.మంతలం అంటే ప్రాంతం.ఒక ప్రాంతంలో ఎక్కువ మంది మాట్లాడే భాషని మాండలిక భాష అని అంటారు. ప్రతి భాషకి మాండలిక భాష ఉంటుంది. మాండలిక భాష అనేది ప్రత్యేకమైన భాష కాదు ఇది ప్రధాన భాషలో ఒక అంతర్గత భాషగా ఉంటుంది. వ్యావహారిక భాషోద్యమ నాయకుడైన గిడుగు రామమూర్తి గారి జయంతి సందర్భంగా మచ్చుకు కొన్ని మాండలిక పదాలు... .

## పోలవరం ప్రాజెక్టు సందర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



పోలవరం **ఆగస్టు 29 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా పోలవరం మండలం పోలవరం ప్రాజెక్ట్ పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రీబాలరాజు, అనంతరం పోలవరం ప్రాజెక్ట్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ప్రాజెక్టు పనులు పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొనదాల ప్రసాద్, ఐటీ వింగ్, కోఆర్డినేటర్, అట పాకల వెంకటేశ్వరరావు, జనసేన మండల వైస్ ప్రెసిడెంట్, తెలగం శెట్టి రాము, కాకి అయ్యప్ప, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రీరిలీజ్ కాబోతున్న ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం మూవీ

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం అయిన పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సెప్టెంబర్ 2వ తేదీన తన 56వ పుట్టిన రోజు జరుపుకోనున్నారు. ఈ సందర్భంగ సెప్టెంబర్ 2న గబ్బర్ సింగ్ మూవీ థియేటర్లలో రీరిలీజ్ కానుంది. పపర్ స్టార్ పవన్ కల్యాణ్ సినీ కెరీర్లో గబ్బర్ సింగ్ చిత్రానికి ప్రత్యేక స్థానం ఉంటుంది. వరుసగా కొన్నేళ్లపాటు ప్లాఫ్?లు ఎదురైన సమయంలో ఆ మూవీ బిగ్గెస్ట్ బ్లాక్?బస్టర్ హిట్ గ నిలవడమే కాకుండా ప్రొడ్యూసర్స్ మరియు బయర్స్ కి భారీ లాభాలు తెచ్చిపెట్టింది. 2012 మే 11వ తేదీన థియేటర్లలో రిలీజ్ అయిన ఈ మూవీలో గబ్బర్ సింగ్ అనే పవర్ ఫుల్ పోలీస్ క్యారెక్టర్ చేశారు పవన్ కళ్యాణ్. ఈ చిత్రంలో పవర్ స్టార్ స్వాగ్, యాక్షన్, మేనరిజమ్?లతో పాటు కామెడీ టైమింగ్ కూడా ప్రేక్షకులను అలరించాయి. ఈ మూవీలో పవన్ చెప్పిన కొన్ని డైలాగ్స్ ఐకానిక్?గా నిలిచిపోయాయి. తన ఎనర్జీతో పవన్ అదరగొట్టేశారు. పవన్ కళ్యణ్ సరసన శృతి హాసన్ హీరోయిన్ గ నటించిన ఈ చిత్రానికి డైరెక్టర్ హరీశ్ శంకర్ ఈ మూవీని తెరకెక్కించారు. హిందీ మూవీ దబాంగ్?కు రీమేక్?గా కొన్ని మార్పులు చేసి ఈ చిత్రాన్ని రూపొందించారు.

**శోభిత చెల్లి సమంత.. నాగచైతన్యతో ఫోటోలు పోస్ట్**




అప్పట్లోనే ఈ చిత్రానికి సుమారు రూ.150కోట్ల కలెక్షన్లు వచ్చాయి. బంపర్ హిట్?గా ఈ మూవీ నిలిచింది. పరమేశ్వర్ ఆర్ట్ ప్రొడక్షన్ పతాకంపై బండ్ల గణేశ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. గబ్బర్ సింగ్ మూవీకి దేవీ శ్రీప్రసాద్ పాటలు కూడా పెద్ద బలంగా నిలిచాయి. పవన్ అభిమానులకు గబ్బర్ సింగ్ చిత్రం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అలాంటి చిత్రం ఇప్పుడు మళ్లీ వెండితెరపైకి వస్తోంది. ఇప్పటికే ఎన్నో రీరిలీజ్ సినిమాలు ట్రెండ్ చూస్తున్న తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ లో గబ్బర్ సింగ్ ప్రత్యేకం అనే చెప్పుకోవాలి. ఎందుకు అంటే ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కాకినాడ డిస్ట్రిక్ట్ అయిన పిఠాపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. ఉపముఖ్యమంత్రి పదవి చేపట్టడటంతో పాటు గ్రామీణాభివృద్ధి సహా మరిన్ని కీలక శాఖల మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. దీంతో పవర్ స్టార్ చేయాల్సిన సినిమాలకు బ్రేక్ పడింది. మళ్లీ ఆయనను వెండితెరపై చూసేందుకు మరింత సమయం పడుతుందని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. అయితే, ఆలోగానే గబ్బర్ సింగ్ రీ-రిలీజ్ అవుతుండటంతో ఫుల్ ఖుషీలో ఉన్నారు. వెండితెరపై మళ్లీ ఈ సూపర్ హిట్ మూవీని చూసేందుకు ఉత్సాహంగా ఉన్నారు.

# రంగనాయక సాగర్‌కు గోదావరి జలాల పరవళ్లు..

సిద్దిపేట : సిద్దిపేట జిల్లాలోని రంగనాయక తొక్కుతున్నాయి. ఈ ప్రాజెక్టు గోదావరి జలాల ఎత్తిపోతలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులకు నీరందించాలనే నిత్య తపనకు ఈ ప్రాజెక్టు నిదర్శనమన్నారు. అన్నదాతల ఆనందమే, వారి ముఖాల్లో చిరునవ్వే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందన్నారు. ఈ జలదృశ్యాన్ని చూస్తుంటే మనసు పులకరించిపోతోందని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రంగనాయక సాగర్ జలాశయాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు లింక్-2లో ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. దిగువన పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి జలాశయం నుంచి అండర్ టన్నెళ్ల ద్వారా నందిమేడారంలోని నంది పంప్‌హౌస్‌కు జలాలు చేరుతుండగా, శనివారం ఒక మోటర్ ద్వారా 3,150 క్యూసెక్కుల నీటిని నంది రిజర్వాయర్‌లోకి ఎత్తిపోస్తున్నారు. అక్కడి నుంచి జంట సొరంగాల ద్వారా కరీంనగర్ జిల్లా లక్ష్మీపూర్‌లోని గాయత్రీ పంప్‌హౌస్‌కు



తరలిపోతున్నాయి. ఇక్కడ కూడా ఒకే మోటర్ నడిపిస్తున్నారు. మొత్తం 3,150 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తూ శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి తరలిస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు ఎల్లంపల్లి నుంచి 13 టీఎంసీలకుపైగా జలాలు మధ్య మానేరుకు తరలించినట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. మధ్యమానేరు జలాశయంలో 27.54 టీఎంసీల నీటి సామర్థ్యానికిగాను ప్రస్తుతం 17.06 టీఎంసీల నీటి నిలువ ఉన్నట్టు అధికారులు తెలిపారు. మధ్యమానేరు నుంచి సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతగిరిలోని అన్నపూర్ణ ప్రాజెక్టుకు నీటిని తరలిస్తున్నారు. మధ్యమానేరు నుంచి అండర్ టన్నెళ్ల ద్వారా తిప్పాపూర్‌లోని సర్జ్‌పూల్‌కు జలాలు చేరుతుండగా, ఇక్కడ పంప్‌హౌస్‌లో రెండు బాహుబలి మోటర్ల ద్వారా 6,440 క్యూసెక్కులు అన్నపూర్ణ జలాశయానికి చేరుకుంటున్నాయి. ఇక్కడ జలాశయం గేట్లు తెరిచి అంతే మొత్తంలో రంగనాయకసాగర్‌కు వదులుతున్నారు.

## అమెజాన్‌తో చర్చలు విజయవంత మయ్యాయని ప్రకటించారు.



టెక్నాలజీ దిగ్గజం అమెజాన్ కంపెనీ హైదరాబాద్‌లో తన డేటా సెంటర్‌ను విస్తరించే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ప్రదర్శించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్, కంపెనీ ప్రతినిధి బృందంతో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు.

**తెలంగాణలో డేటా సెంటర్ కార్యకలాపాలపై చర్చలు జరిపారు.**

ఇప్పటికే తెలంగాణలో అమెజాన్ కంపెనీ కార్యకలాపాలను విస్తరించింది. ప్రపంచంలోనే అమెజాన్ కంపెనీకి చెందిన అతిపెద్ద కార్పొరేట్ భవనం హైదరాబాద్‌లో ఉంది. గత ఏడాది అమెజాన్ డెడికేటేడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్క్ 'అమెజాన్ ఎయిర్' ప్రారంభించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ కు సంబంధించి హైదారాబాద్‌లో మూడు డేటా సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ఆధారిత సేవలతో కొత్త హైపర్ స్కేల్ డేటా సెంటర్‌తో పాటు తమ వ్యాపారాన్నివిస్తరించే ఆలోచనలను ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అమెజాన్‌తో చర్చలు విజయవంతమయ్యాయని ప్రకటించారు. ప్రభుత్వం తరపున తగినంత సహకారంతో పాటు ఉత్తమమైన ప్రోత్సాహకాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో భారీ విస్తరణకు కంపెనీ ముందుకు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ క్లౌడ్ సదుపాయాలను మరింత విస్తరించే అవకాశాలపై ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ సేవల వృద్ధికి హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ వృద్ధిలో ఆశించిన లక్ష్యాలను అందుకునేందుకు తమ కంపెనీ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందన్నారు.

## వరదలకు కొట్టుకుపోయిన తుంగభద్ర డ్యామ్ గేట్..



బెంగళూరు : కర్ణాటక రాష్ట్రం పరిధిలో ఉన్న తుంగభద్ర డ్యామ్ గేట్ వరద ఉధృతికి కొట్టుకుపోయింది. రాత్రి హొస్పేట వద్ద చైన్ లింక్ తెగడంతో 19వ గేట్ కొట్టుకుపోయినట్లు అధికారులు నిర్ధారించారు. దీంతో రాత్రి నుంచి లక్ష క్యూసెక్కుల మేర నీరు వృథాగా పోతోంది. 60 టీఎంసీల నీరు వృథాగా పోతుంది. కొట్టుకుపోయిన గేటు నుంచి 75 వేల క్యూసెక్కులు వృథాగా పోతోంది. కొట్టుకుపోయిన గేటుపై భారం పడకుండా మరో 7 గేట్ల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కొట్టుకుపోయిన గేటు సహా 8 గేట్ల నుంచి లక్ష క్యూసెక్కుల మేర నీరు వృథాగా పోతోంది. కర్ణాటక శివమొగ్గలో కురిసిన భారీ వర్షాలకు తుంగభద్ర డ్యామ్‌కు వరద నీరు పోటెత్తింది. తుంగభద్ర నుంచి సుంకేశుల ప్రాజెక్టుకు లక్ష క్యూసెక్కుల వరద కొనసాగుతోంది. వరద ఎక్కువగా ఉండడంతో మరమ్మతులకు ఆటంకం కలుగుతోంది. తుంగభద్రలో వరద తగ్గాక అధికారులు మరమ్మతులు చేపట్టనున్నారు. రోజుకు 9 టీఎంసీల చొప్పున 60 టీఎంసీలు అధికారులు ఖాళీ చేయనున్నారు. ప్రాజెక్టులో 60 టీఎంసీలు ఖాళీ చేశాక కొత్త గేటు ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

# పద్ధతి ప్రకారమే భోజనం

ఆరోగ్యవంతులు ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నా.. రోగులు వ్యాధుల బారి నుంచి విముక్తం పొందాలన్నా ఆహారమే కీలకం. ఆహారం గురించి ఆయుర్వేదం విపులంగా చర్చించింది. ఎలా తినాలి? ఎంత తినాలి? ఏయే వయసులో ఎలాంటి ఆహారం తీసుకోవాలి? అనేవీ వివరించింది. వార్ధక్యంలో ఆహార నియమాల ప్రాముఖ్యతను విస్పష్టంగా పేర్కొంది. ఆ వివరాలు మీ కోసం.. 'ధర్మ, అర్థ, కామ, మోక్ష సాధనకు ఆరోగ్యమే అత్యావశ్యకం. ఇది మనఆహార, విహారాల మీదే ఆధారపడి ఉంది. అందుకే ఆయుర్వేదం ఆహారానికి విశిష్టమైన ప్రాధాన్యమిస్తుంది. 'ఆహార సంభవం వస్తు, రోగాశ్చాహార సంభవా' అనీ నొక్కి చెబుతుంది. అంటే మన శరీరం.. అలాగే మనల్ని పీడించే వ్యాధులూ ఆహారం నుంచే పుట్టుకొస్తాయని అర్థం. సక్రమమైన పద్ధతిలో తీసుకుంటే ఆహారం శరీర పోషణకు తోడ్పడుతుంది. ఆరోగ్యాన్ని ఇనుమడింపజేస్తుంది. అదే అనియమితంగా తీసుకుంటే రోగాలను తెచ్చిపెడుతుంది. కాబట్టి ఆహారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవటం ముఖ్యం. దీన్నే ఆయుర్వేదం 'పథ్యాపథ్యం' అని పేర్కొంటుంది. పథ్యమనగానే చాలామంది తినకూడనివని భావిస్తుంటారు. కానీ పథ్యమంటే తీసుకోవాల్సినవి, అపథ్యమంటే తీసుకోకూడనివని అర్థం. వైద్యశాస్త్రంలో పథ్యానికి చాలా ప్రాధాన్యముంది. దీన్ని 'చికిత్సితం వ్యాధిహరం, పథ్యం, సాధనం, ఔషధం, ప్రాయశ్చితం, ప్రశమనం, ప్రకృతి స్థాపనం, హితం'.. అంటూ చికిత్స పర్యాయపదాల్లోనూ చేర్చింది. పథ్యం (ఆహార నియమాలు) పాటించేవారికి.. అలాగే పథ్యం చేయనివారికి మందుల అవసరమే లేదు (పథ్యే సతి గదార్తస్య కిమౌషధ నిషేవణం, పథ్యే అసతి గదార్తస్య కిమౌషధ నిషేవణం) అని పేర్కొంటుంది. ఆహార నియమాలు పాటిస్తే అదే ఔషధంగా పనిచేస్తుంది. అదే సరైన ఆహార నియమాలు పాటించకపోతే రోగకారకంగా పరిణమిస్తుంది. వేసుకునే మందులూ సరిగా పనిచేయవు. మన ఆరోగ్యంలో ఆహారానికి ఎంత విశిష్టమైన స్థానముందో దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు. 'ఆహ్రియతే అన్న నళికయా ఇతి ఆహారః'.. అంటే అన్ననాళిక ద్వారా తీసుకునేది ఆహారమని అర్థం. దీన్ని ఎంత తినాలి? ఎలా తినాలి? అనే విషయాలనూ ఆయుర్వేదం విస్పష్టంగా పేర్కొంది. కడుపు పూర్తిగా నిండేలా ఆహారం తీసుకోవటం తగదు. జీర్ణాశయాన్ని 3 భాగాలుగా భావించుకొని.. ఒక భాగం ఘన పదార్థాలు, ఒక భాగం ద్రవాలు తీసుకోవాలి. మిగతాది ఖాళీగా ఉండేలా చూసుకోవాలి. దీన్నే 'త్రిభాగ సౌహిత్యం' అంటారు. కాస్త ఆలస్యంగా జీర్ణమయ్యే గురు పదార్థాలు (నెయ్యి, నూనె, కొవ్వులతో కూడుకున్నవి) తీసుకున్నప్పుడు ఈ నియమాన్ని పాటించాలి. అదే తేలికగా జీర్ణమయ్యే లఘు పదార్థాల విషయంలోనైతే జీర్ణాశయంలో సగభాగం వరకు ఆహారం తీసుకోవచ్చు (అర్ధ సౌహిత్యం). మిగతా సగాన్ని ద్రవాలు, ఖాళీ భాగానికి వదిలేయాలి.కొందరు అన్నం పూర్తిగా తిన్నాక ఒకేసారి నీళ్లు తాగుతుంటారు. ఇది మంచి పద్ధతి కాదు. భోజనం చేసేటప్పుడు మధ్యమధ్యలో కొద్దికొద్దిగా నీళ్లు తాగుతుండాలి. దీంతో ఆహారం మొత్తానికి నీరు సమంగా అందుతుంది. ఒకేసారి నీళ్లు తాగితే ఆహారం కిందే ఉంటుంది. నీరు పైకి తేలుతుంది. ఫలితంగా ఆహారం సరిగా పచనం కాదు. ఒకప్పుడు భోజనం చేయటానికి ముందు అన్నంలో కొద్దిగా నెయ్యి వేసుకొని ఐదు ముద్దలు తినేవారు. దీన్నే ఆజ్య సంస్కారం అంటారు. నెయ్యితో ఆకలి (జఠరాగ్ని) వృద్ధి చెందుతుంది. అన్నవాహిక మృదువుగా అయ్యి ముద్ద తేలికగా కిందికి దిగుతుంది. వైద్యశాస్త్రం ప్రకారం ఐదు రకాల వాయువులు (ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన) ఉన్నాయి. మనకు ఆకలి వేస్తోందంటే జీర్ణాశయంలో ఆహారమేమీ లేదని అర్థం. లోపల ఖాళీగా ఉన్నప్పుడు వాయువు ఉత్పన్నమవుతుంది. ఇది తీక్షణంగా (రూక్షత్వం) ఉంటుంది. దీన్ని నెయ్యి మృదువుగా (స్నిగ్ధంగా) మారుస్తుంది. అంటే జీర్ణాశయం ఖాళీగా ఉన్న సమయంలో పుట్టుకొచ్చే వాత ప్రకోపం తగ్గటానికి నెయ్యి తోడ్పడుతుందన్నమాట. నెయ్యి కొంచెంగా తీసుకుంటే జఠరాగ్ని వృద్ధి చెందుతుంది. అదే ఎక్కువగా తీసుకుంటే జఠరాగ్ని మందగిస్తుందని గుర్తుంచుకోవాలి. మరీ వేగంగా గానీ మరీ ఆలస్యంగా గానీ భోజనం చేయరాదు (న అతి ద్రుతం.. న అతి విలంబితం). మరీ వేగంగా తింటే పొర పోయే అవకాశముంది. ఆహారం కూడా సరిగా జీర్ణం కాదు. అలాగే ఆలస్యంగా తిన్నా సరిగా జీర్ణం కాదు. భోజనం చేసేటప్పుడు దాని మీదే దృష్టి పెట్టాలి (తన్మనా భుంజీత). మాట్లాడుకుంటూనో.. టీవీ, ఫోన్ చూసుకుంటూనో.. మరో పని చేసుకుంటూనో తినటం మంచిది కాదు. ఆహ్లాదకరమైన వాతావరణంలో, ఇష్టమైనవారితో కలిసి భోజనం చేయటం మంచిది. వేడి వేడిగా ఉన్న ఆహారమే తినాలి. ఇది రుచికరంగా ఉండటమే కాదు, త్వరగానూ జీర్ణమవుతుంది. వేడి ఆహారం వాయువును బయటకు వెళ్లగొడుతుంది, కఫాన్ని కూడా తగ్గిస్తుంది. భోజనానికీ భోజనానికీ మధ్యలో కనీసం 3 గంటల వ్యవధి ఉండాలి. ఈ సమయంలో తిన్నది జీర్ణమవుతుంది. ఒకవేళ ముందు తిన్నది జీర్ణం కాకముందే మళ్లీ తిన్నారనుకోండి. సరిగా జీర్ణం కాని అన్నరసం కొత్త ఆహారంతో కలిసిపోయి దోషాలు పెరిగేలా చేస్తుంది. సమయానికి ఆకలి వేయటం, ఎలాంటి రుచి లేని త్రేన్పులు రావటం, ఒంట్లో ఉల్లాసం, మల విసర్జన సాఫీగా అవటం, దాహం వేయటం.. ఇవన్నీ ఆహారం సరిగా జీర్ణమవుతోందనటానికి సూచనలని గుర్తించాలి. మన శరీరంలో రస, రక్త, మాంస, మేద, అస్థి, మజ్జ, శుక్ర.. అని ఏడు రకాల ధాతువులుంటాయి. శరీరాన్ని ధరింపజేసేవి, పోషించేవి ఇవే.

# అల్లర్ల వెనుక అమెరికా హస్తం ఉందని ఆ దేశ మాజీ ప్రధాని,

బంగ్లాదేశ్‌లో ఇటీవల జరిగిన తిరుగుబాటు, అల్లర్ల వెనుక అమెరికా హస్తం ఉందని ఆ దేశ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత షేక్ హసీనా ఆరోపించారు. ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ ఆమె ఈ ఆరోపణలు చేశారు. "నేను మృతదేహాల ఊరేగింపును చూడాలనుకోలేదు. వారు విద్యార్థుల శవాలపై అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనుకొన్నారు. దానిని అంగీకరించలేదు. ప్రధాని పదవికి రాజీనామా చేశాను" "ఒక వేళ నేను సెయింటు మార్టిన్ ద్వీపంపై సార్వభౌమత్వాన్ని అప్పగించి.. అమెరికాకు బంగాళాఖాతంలో పట్టు కల్పిస్తే పదవిలో కొనసాగేదాన్ని. దయ చేసి అతివాదుల మాయలోపడొద్దని నేను నా దేశ ప్రజలను కోరుతున్నాను" అని ఓ ఆంగ్ల పత్రికకు పంపిన సందేశంలో పేర్కొన్నారు. చాలా మంది నాయకులు, కార్యకర్తలు హత్యకు గురైన విషయం తెలిసి ఆవేదన చెందినట్లు హసీనా తెలిపారు. పలువురు పార్టీ సభ్యుల ఇళ్లను ధ్వంసం చేశారన్నారు. భగవంతుని దయవల్ల త్వరలోనే తిరిగి వెళతానన్నారు. అవామీ లీగ్ మరోసారి నిలబడుతుందని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ క్షేమం కోసం ఎప్పుడూ భగవంతుడిని ప్రార్థిస్తానని తెలిపారు. ఆగస్టు 5వ తేదీ నుంచి బంగ్లాదేశ్‌లో తీవ్ర స్థాయిలో అల్లర్లు జరుగ తున్నాయి. గత వారం తీవ్రం కావడంతో ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి భారత్‌కు వచ్చేశారు. ప్రస్తుతం ఆమె ఇక్కడే ఉంటున్నారు. యూకేలో ఆశ్రయం కోసం చేసుకొన్న దరఖాస్తును



ఆదేశం తిరస్కరించింది. ఈ ఏడాది మే నెలలో హసీనా ఓ కీలక ప్రకటన చేశారు. బంగ్లాదేశ్‌లో వైమానిక స్థావరం ఏర్పాటుచేసుకోవడానికి ఒక దేశానికి అనుమతిస్తే.. తన ఎన్నిక సాఫీగా జరిగేటట్లు చేస్తానని ఆఫరిచ్చిందన్నది దాని సారాంశం. ఈ ప్రకటన ఒక్కసారిగా ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అమెరికానే ఆ దేశం అయి ఉంటుందనే ప్రచారం జరిగింది. "ఒక దేశానికి బంగ్లాదేశ్‌లో వైమానిక స్థావరం ఏర్పాటు చేసేందుకు అనుమతిస్తే నాకు ఏ సమస్యా ఉండేది కాదు. ఇది చూడటానికి ఒక దేశాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకొన్నట్లు కనిపిస్తుంది. కానీ, వారి లక్ష్యం అదికాదు.. అది ఎక్కడికి వెళుతుందో నాకు తెలుసు. మరిన్ని సమస్యలు ఎదురుకావచ్చు. ఆందోళన చెందకండి. నేను జాతిపిత బంగబంధు షేక్ ముజిబుర్ రెహ్మాన్ కుమార్తెనని వారికి చాలా స్పష్టంగా చెప్పాను. మా స్వాతంత్ర్య పోరాటాన్ని మేము గెలిచామని స్పష్టంగా చెప్పాను. నా దేశాన్ని ఎవరికో అద్దెకు ఇచ్చో.. అప్పగించో అధికారంలోకి రావాలని నేను కోరుకోవడం లేదన్నాను. ఈస్ట్‌తైమూర్ వలే వారు ఇక్కడ కూడా బంగ్లాదేశ్‌లోని చోటోగ్రామ్, మయన్మార్‌లోని కొంత భాగాన్ని విడగొట్టి కొత్త దేశం ఏర్పాటుచేస్తారు. బంగాళాఖాతంలో ఒక స్థావరాన్ని ఏర్పాటుచేసుకొంటారు" అని నాడు హసీనా పేర్కొన్నారు. నాటి నుంచి హసీనా ప్రభుత్వం ఎక్కువ రోజులు అధికారంలో ఉండదనే ప్రచారం మొదలైంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com